
# కృషీవలుడు




## సాగును సుసంపన్నం చేస్తున్న ఆధునిక కర్షకుడు



# కృషీవలుడు

## సాగును సుసంపన్నం చేస్తున్న ఆధునిక కర్షకుడు

## రఘునందన్ నేత పై

### ప్రత్యేక సంచిక

తి మాట విలువైనది ప్రతి దృశ్యం అరుదైనది

సందేశ్ మీడియా హౌజ్ ప్రచురణ

## నిత్యసత్యాలు...

## వీటిని ప్రతి పేజీకి ఒకటి చొప్పున కింది భాగంలో ఉంచాలి..

1. కష్టనష్టాలు కదిలే మేఘాల లాంటివి
2. ఆత్మానందం పొందాలంటే ఆచారంతో పాటు ఆచరణ కూడా ఉండాలి.
3. నూరు మాటలు చెప్పడం కంటే ఒకటి చేసి చూపించడం మేలు
4. అందరి ఆనందమే జీవిత పరమార్థం కావాలి
5. ధనం కోసం కాదు.. గుణం కోసం పాటుపడాలి
6. మాటలు ఖర్చు లేనివి, కానీ అత్యంత విలువైనవి
7. నేడు చదువుల్లో ర్యాంకులు.. ప్రవర్తనలో బ్లాంకులు ఉంటున్నాయి.
8. మనసు అలసిపోతే చిన్నపని కూడా ఎంతో శ్రమ అనిపిస్తుంది.
9. ఇతరుల దురదృష్టాన్ని చూసి నవ్వడం నీ అజ్ఞానాన్ని తెలియజేస్తుంది.
10. జీవితానందాన్ని అందరిత పంచుకోవడమే సేవ.
11. మంచి చేయలేకపోతే.. కనీసం చెడు చేయకుండా ఉండు.
12. సంతోషంతో ప్రతి పని చేసేవారికి కష్టసాధ్యం ఏమీ లేదు.
13. కోట్లకు అధిపతులైనను.. ఒక్క నిమిషమైనా ఆయుష్షు కొనలేరు.
14. అందరి మేలు కోరుకోవడమే మనకు మేలు.
15. లక్ష్యసాధనకు ప్రయత్నం ఆపకూడదు, అలాగే వెనుతిరగకూడదు.
16. విజయాన్ని ధరలతో కొనలేము. నిరంతర కృషితోనే సాధించగలము.
17. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే ఉత్తమ లక్షణం.
18. పూలలోని సువాసన, మనిషిలోని యోగ్యత దాచితే దాగనివి.
19. నీ విజయాన్ని ఆశించినట్టు ఇతరుల విజయాన్ని ఆకాంక్షించు.
20. కష్టమేమిటో తెలిసిన వారికి సుఖం విలువ తెలుస్తుంది.
21. మీ ఆలోచనలు మంచివైతే మీరు తప్పకుండా గొప్పవారే.
22. ఉన్నత శిఖరాలు నేలమీదే ప్రారంభమవుతాయి.
23. సద్గుణాలుంటేచాలదు.. వాటిని మంచి పనికొరకు వినియోగించాలి.
24. వెలుగుతున్న దీపమే మరో దీపాన్ని వెలిగించగలదు.
25. ఇతరుల మేలు కోరి చేసే పనులకు సార్థకత లభిస్తుంది.
26. జీవితం నిరాడంబరంగా, ఆశయాలు ఉన్నతంగా ఉండాలి.
27. యదార్థాలను విస్మరించినపుడే అనర్థాలు జరుగుతాయి.
28. క్రమశిక్షణ గల వారిని విజయం తప్పకుండా వరిస్తుంది.
29. సన్మార్గంలో సంపాదించు, సత్కార్యాలకు వినియోగించు.
30. చీకటి అంటూ బాధపడేకంటే చిరుదీపం వెలిగించడం ఉత్తమం.

31. సంఘాన్ని మార్చాలనుకుంటే ముందుగా నువ్వు మారాలి.

32. ఆశయం లేని జీవితం చుక్కాని లేని నావ వంటిది.

33. సంకల్పబలం ఉన్న వారికి సాధ్యం కానిది లేదు.

34. జీవితమొక విద్యాలయం.. నేర్చుకోగలిగినంత నేర్చుకోగలగాలి.

35. మనిషికి మనిషి సహకారం.. మానవనైజం కావాలి.

36. అణుబాంబులకంటే అక్షరాలు శక్తివంతమైనవి.

37. నీతి, న్యాయం, ధర్మం అనుసరించే వారు నిర్భయంగా జీవిస్తారు.

38. దేశభక్తి అంటే దేశాన్ని ప్రేమించడం కాదు.. దేశంలోని అన్నార్థులను ఆదుకోవడమే

39. ఎంత అరగదీసినా గంధపుచెక్క పరిమళానిన కోల్పోదు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ధీరుడు ఆత్మవిశ్వాసం కోల్పోడు.

40. ఆలోచించడమే కాదు.. ఆచరణ ముఖ్యం.. అదీ ఇప్పుడే ఆరంభించాలి తప్ప రేపటికి వాయిదా వేయకూడదు.

41. మనం సాధించే విజయాలు సమాజానికి ఉపయోగపడితేనే అవి నిజమైన విజయాలవుతాయి.

42. స్వలాభం మరిచి ఇతరులకు సహాయం చేసేవారే మనుషుల్లో మహనీయులు.

43. విజయానికైనా, అపజయానికైనా మనము, మన ఆలోచనలు, పనులే కారణం.

44. కదలక నిలబడి ఎంతసేపు చూసినా గమ్యం చేరువ కాదు.. ఆ దిశగా అడుగులు వేయాలి.

45. లక్షసార్లు ఆలోచించే కంటే ఒకసారి కార్యాచరణకు పూనుకోవడం ఉత్తమం.

46. సమస్యలు ఎదురైనపుడు వాటిని అధిగమించాలనే పట్టుదలతో ముందుకు సాగిన వారినే విజయం వరిస్తుంది.

47. ఏది మంచిదో తెలిసి కూడా దానిని చెయ్యకపోవడం దురదృష్టకరం.

48. ఎంత కాలం జీవించామన్నది ముఖ్యం కాదు.. ఎంత సత్యంగా  జీవించామన్నదే ముఖ్యం

49. గమ్యం చేరాలన్న బాటసారి అలుపెరగడు, విజయం సాధించాలన్న మనిషి నిరాశపడడు.

50. ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచిన లక్ష్యం నుంచి వెనుకంజ వేయొద్దు.

51. ప్రతిభ కలిగి ఉండడమే కాదు, ఆ ప్రతిభను సమాజసేవకు వినియోగించాలి.

52. కష్టమైన దానిని సులభంగా సాధించడాన్నే నైపుణ్యం అంటారు.

52. సమస్య ఎక్కడి నుంచి మొదలవుతుందో పరిష్కారం కూడా అక్కడి నుంచే ఉంటుంది.

53. విజయం తథ్యమనే ఆత్మవిశ్వాసం ఉన్నవారిని  విజయం తప్పక వరిస్తుంది.

54. ప్రపంచంలోని సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంచుకోవటమే మనం చేయవలసిన పని.

55. విజయానికి దగ్గరి దారులుండవు. నిరంతర శ్రమ, కఠోరదీక్ష, నీతి, నిజాయితీలత అత్యున్నత శిఖరాలను అందుకోవచ్చు.

56. ఆకలిని తీర్చేది ఆహారమే.. ఆరోగ్యాన్ని ఇచ్చేదీ ఆహారమే.. అలాగే రోగాన్ని తెచ్చేది కూడా ఆహారమే.

57. కనిపించే చెట్టుకు కనిపించని వేరే ఆధారం. కనిపించే భవనానికి కనిపించని పునాదులే ఆధారం. కనిపించే జగత్తుకు జ్యోతిర్బిందువైన పరమపిత శివ పరమాత్మే ఆధారం.

58. విజయమే శిఖరాన్ని అధిరోహించాలంటే అనేక అవరోధాలను ఎదుర్కోవాలి. వాటిలో ముఖ్యమైన మూడు.. మనకి మనం సృష్టించుకున్నవి, మన వలన ఇతరులకు ఎదురయ్యేవి. ఇతరుల వలన మనకు కలిగేవి.

*కర్షకుడు నా పేరు. కష్టపడడం నా తీరు.*
*పంట పొలాలు నా ఊరు.*
*కష్టాలు, కరువులతోనే నా పోరాటం.*
*కూడబెట్టాలనే ఆశే లేదు నాకు.*
*రైతులందరూ సంతోషంగా, ఆనందంగా*
*ఉంటూ సాగును సుసంపన్నం చేస్తూ*
*ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే నా ఆకాంక్ష.*



## రైతులకు, పారిశ్రామికవేత్తలకు తేడాలు

ఆరుగాలం కష్టపడిన రైతు.. తాను పండించిన పంటకు ధర నిర్ణయించలేడు. పైగా, ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మార్కెట్‌కు తరలిస్తే.. ఆఖరుకు దళారుల చేతిలో మోసపోతుంటాడు.


కానీ, పారిశ్రామికవేత్త/వ్యాపారి మాత్రం తాము విక్రయించే వస్తువుకు గిట్టుబాటు రేటును నిర్ణయించడమే కాకుండా అధిక లాభాలకు విక్రయిస్తాడు. వారు తమ ఉత్పత్తులను ఎక్కడైనా విక్రయించుకోవచ్చు. ప్రభుత్వం కూడా వారికి రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతుంది.

*సరిగా ఆలోచించకుండా*
*ఏ పనీ చేయరాదు.*
*ఆలోచన లేని పనులతో*
*ఆపదలు చుట్టుముడతాయి.*
*అన్ని కోణాల నుంచి*
*ఆలోచించి అడుగుల*
*ముందుకేస్తే.. విజయమే*
*కాదు.. సమస్త సంపదలూ*
*తప్పనిసరిగా నీ చెంతకు*

# లోపలి పేజీల్లో..

1.పరిచయం
2. ఇంటర్‌లో ఎన్నికలతో రాజకీయారంగేట్రం..
3. టీఆర్ఎస్‌లో కీలకసభ్యుడిగా..
4. రైతన్నల కోసం..
5.రాళ్లు, రప్పల భూమిలో ఆదర్శ సాగు
6. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల సందర్శన
7. మూసపద్ధతులు వీడితేనే వ్యవసాయంలో లాభాలు
8. శ్రద్ధతో కూడిన సాగుతోనే సిరిసంపదలు ఖాయం
9. పైసలు చెట్లకే కాస్తాయి
10. సిరులు కురిపించే టమాట
11. ఆకుకూరలతో త్వరగా లాభాలు
1 2. మార్కెట్‌పై అవగాహన లేని రైతన్న
13. నేరుగా అమ్ముకుంటేనే లాభం
14. పురుగు మందులతో రోగాలు, ప్రాణ నష్టం
15.ఫర్టిలైజర్‌లతో భూసారం నాశనం
16. ప్రకృతి సేద్యం(ఆర్గానిక్)తో మంచి లాభాలు
17. సేంద్రియ పంటకు మూడింతల ధర
18.ఆశ్చర్యపోయిన గవర్నర్ నరసింహన్
19. తక్కువ ఖర్చుతో జీవామృతం తయారు
20. వేపనూనె, చేపల వ్యర్థాలతో బోలెడు లాభాలు
21. బంతిసాగును పరిశీలించిన ఆస్ట్రేలియా సైంటిస్టు
22. బంతిసాగుకు బాట చూపిన బతుకమ్మ
23. ఆ పెద్దావిడ దీవెన మరిచిపోలేనిది
24. పంట రక్షణ చర్యలు ముఖ్యం
25.పిచ్చుకలు లేకనే చీడపీడల వ్యాప్తి
26. కార్తెల పరిజ్ఞానం (బాక్స్)
27. సాగుకు క్యాలెండర్ తప్పనిసరి
28.మొక్కలకు కొత్త జవసత్వమివ్వాలె
29.ప్రతి వారం ఒక పంట చేతికి రావాలి
30.ప్లాంట్‌బాక్స్‌తో పండ్ల తోటలకు మేలు
31.డిమాండ్ ఉన్నపుడే అమ్మేలా ప్రణాళికలుండాలి
32.కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ ఉంచడం మేలు
33.పిడకల బూడిదలో నెలరోజులు నిల్వ
34.నెరవేరని క్రాప్ కాలనీల లక్ష్యం
35 .రైతు బద్ధకించి వరి వైపు..
36.ఆర్గానిక్ వ్యవసాయమే శ్రేయస్కరం
37.నా పంట చేలోనే అమ్మకం
38.ఆర్గానిక్‌పై శిక్షణ ఇస్తాం
39.రైతు కమిటీలు పనిచేస్తే లాభదాయకం
40.మైండ్‌సెట్ మారితేనే పురోగతి
41.చివరగా చెప్పొచ్చేదేంటంటే..
42. అన్నీ విషతుల్యమే..
43. పురుగు మందులతో గణనీయంగా మరణాలు
44.రసాయనాలతో నీటి వినియోగం అధికం
45. పాడి పట్ల విముఖత
46.మారిన అలవాట్లతో అనారోగ్యం
47. ప్రకృతిపై అవగాహనతోనే సాగు ఉత్తమం
48. గట్ల వెంబడి చెట్లతో ఉపయోగం
49.పంట మార్పిడి వల్లే భూసారం
50.గుడ్‌మార్నింగ్‌తో పర్యావరణ పరిరక్షణ వైపు
51.ప్రకృతి సహజ ఎరువుల తయారీ
52. లాభాలిచ్చే పంటల సాగులో పాటించే పద్ధతులివి
53.గో ఆధారిత, ప్రకృతి సేద్యంతో లాభాలెన్నో
54.పంచ అద్భుతాలు
55.మొక్కలు.. లాభాలు
56. పంటకు ముందే పచ్చిరొట్ట
57. కాలానికి అనుగుణంగా చేయాల్సిన పనులు
58.మిశ్రమ పంటలే మేలు
59.ఉత్తరాయణం, దక్షిణాయణంలో పంటల సాగు
60.వ్యవసాయానికి ప్రభుత్వాలు చేయాల్సింది ఏంటంటే..

కళాశాల ఎన్నికలు ఆయన్ను రాజకీయాల వైపు మళ్లేలా చేశాయి. ఆపై తెలుగుదేశం పార్టీలో చేరేలా ప్రోత్సహించాయి. తన విశ్లేషణా సామర్థ్యం, వ్యూహ విధానం, అనర్గళంగా ప్రసంగించగలిగే నైపుణ్యం ఆ పార్టీ అధినేత ఎన్టీయార్‌కు, ఆయన తనయుడు హరికృష్ణకూ సన్నిహితం చేశాయి. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావంతో అడుగులు రాష్ట్రసాధన కాంక్ష దిశగా పడ్డాయి. మాధవరం సుదర్శన్‌రావుతో కలిపిన అడుగులు ట్రేడ్ యూనియన్ నాయకుడిగా తీర్చిదిద్దాయి. అదే తరుణంలో రాష్ట్ర సాధన కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనుచరుడిగానూ మార్చాయి. అప్పుడే ఆయన దృష్టి రైతుకష్టాలపై కేంద్రీకృతమయింది. రైతు ఆత్మహత్యల తెలంగాణలో సాగును సుసంపన్నం చేయాలన్న తృష్ణ ఆరంభమైంది. ఎందుకూ పనికిరాని భూములను వినియోగంలోకి తెచ్చి తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించాలన్న తపన రగిలింది. రైతులకు అవగాహన కల్పించి, ప్రతీ రైతు దర్జాగా ఎకరానికి పదివేల రూపాయల పన్ను కట్టగలిగే రోజు రావాలన్న ఆకాంక్షతో తన అడుగులు మరో దిశగా పడ్డాయి. వావిలాలలో సాగుకు శ్రీకారం చుట్టేలా చేయడమే కాదు.. పదకొండెకరాల వ్యవసాయ క్షేత్రాన్ని వేలాది మంది రైతుల అధ్యయన కేంద్రంగా తీర్చిదిద్దారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఔత్సాహికులకు అద్భుతాల సాగుబడిగా మార్చారు. కొంత ప్రణాళిక, ఇంకొంత శ్రద్ధ కలిస్తే వ్యవసాయాన్ని మించిన ఉపాధి లేదనేది ఆయన రుజువు చేస్తున్న సిద్ధాంతం. ఆ తపన పేరు రఘునందన్ నేత. ప్రకృతి ఒడిని మించినది మరొకటి లేదని, దానిని కాపాడుకోవాలంటున్న ఈ ప్రయోగానుభవ శాస్త్రవేత్త.. ఎన్నెన్నో విషయాలు చెబుతున్నారు. కృషీవలుడై తన అనుభవాలను వివరిస్తున్నారు.











## ఇంటర్‌లో ఎన్నికలతో రాజకీయారంగేట్రం..

నేను బీహెచ్ఈఎల్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నపుడు ఎలక్షన్లు వచ్చాయి. ఫస్ట్ ఇయర్‌లో జనరల్ సెక్రటరీగా గెలిచాను. సెకండియర్‌లో ప్రెసిడెంట్‌ను. అదే నా రాజకీయారంగేట్రం. ఆ ఎన్నికలతో అందరితో కలిసిపోవడం, సమస్యలేమైనా ఉంటే కారణాలను విశ్లేషించడం, పరిష్కరించడం అలవాటుగా మారింది. విశాల దృక్పథంతో ఆలోచించడం మొదలైంది. మాజీమంత్రి రాంచందర్ గారితో సాన్నిహిత్యం ఉంది. ఎన్టీఆర్ మీద అభిమానంతో ఆయన సారథ్యంలో 1991లో తెలుగుదేశం పార్టీలో చేరాను. అప్పటి నుంచి పదేళ్లపాటు టీడీపీలో కొనసాగాను. ఎన్టీఆర్‌తో పాటు ఆయన తనయుడు హరికృష్ణతోనూ నాకు అంతే దగ్గరితనం ఉంది

## టీఆర్ఎస్‌లో కీలకసభ్యుడిగా..

2000 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని వీడి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీలో నేను కీలక సభ్యుడిని. ఓ రోజు కేసీఆర్.. గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం కోసం పల్లెబాట పేరుతో ఓ కార్యక్రమం చేపట్టారు. ఎంపిక చేసిన గ్రామానికి వెళ్లి అక్కడి స్థితిగతులను తెలుసుకోవడం, రాత్రి అక్కడే నిద్ర చేసి ఇబ్బందులను, కష్టాలను గుర్తించడం ఆ కార్యక్రమం లక్ష్యం. ఇలా మండలానికి పది గ్రామాల చొప్పున సుమారు 200 మండలాల్లోని అనేక గ్రామాల్లో పల్లెనిద్ర చేసే అవకాశం నాకు దక్కింది. ఉద్యమనాయకుడైన కేసీఆర్‌తో అక్కడి ప్రజలు, రైతులు మనసువిప్పి చెప్పారు. ఒక్కొక్కరిదీ ఒక్కో వ్యథ.

## రైతన్నల కోసం..

తెలంగాణ ఉద్యమం ఇలా ఉండగానే రైతుల కోసం ఏమయినా చేయాలని 2004లోనే అనిపించింది. అయితే, రకరకాల కారణాలతో ఆ అవకాశం



దక్కలేదు. ప్రయత్నిస్తే అడుగులు ముందుకు పడలేదు. 2010-11లో ఉద్యమం ఉధృతంగా మారింది. ఇదే ఆఖరు మోఖా అంటూ నేతలందరూ ఉద్యమంలో భాగస్వాములవుతున్నారు. వచ్చిన తెలంగాణలో రైతులకు ఏదయినా చేయాలంటే ఇప్పుడే మొదలుపెట్టాలని అనిపించి.. నేను, మరికొందరు తెలంగాణ ఉద్యమకారులం రైతుల కోసం పని చేయాలని నిర్ణయించుకున్నాం. **రైతు ఆత్మహత్యలను ఆపాలి.సాగును లాభదాయకంగా మార్చాలి.** అదే నా సంకల్పంలో ప్రధాన అంశం.

## రాళ్లు, రప్పల భూమిలో ఆదర్శ సాగు

నా నివాసమైన కూకట్‌పల్లికి దగ్గరలో.. వావిలాల శివారును ఎంపిక చేసుకున్నాను. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పరిధిలో ఉంటుంది వావిలాల. అది అడవికి ఆనుకుని ఉండే భూమి. నగరానికి దగ్గరగా ఉండాలని ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నా. ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ రైతుల ఇబ్బందులను, కష్టాలను కళ్లకు కట్టినట్టు చూపించినట్టు ఉంటుంది ఆ భూమి. వెంటనే సాగుకు యోగ్యం కాదు. రాళ్లు, రప్పలతో ఉంటుంది. చుట్టూ గుట్టలు. తెలంగాణ రైతులు ఎలాంటి పంటలు సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందో, ఏ రకంగా సాగు చేస్తే ఆర్థికంగా లాభపడతారో ఇక్కడి నుంచే చెప్పడం మొదలుపెట్టాలన్నది నా ఆశయం. ఎలాంటి దుర్భర పరిస్థితులున్నా సాగును సుసాధ్యం చేయొచ్చని చెప్పడమే నా ఉద్దేశ్యం. ఏ రైతు అయినా ఈ భూమిని చూడగానే ముఖం చిట్లిస్తాడు. ఇదేం భూమి.. ఏం పంటలు పండుతాయని అంటాడు. ఈ భూమిలోనే అద్భుతాలు చేసినపుడు.. మంచి భూముల్లో ఎందుకు సాధ్యం కాదనే ప్రశ్న వాళ్లలో రేకెత్తాలన్నది నా తపన. ఈ జిల్లాలోని జహీరాబాద్ ప్రాంత భూములు అల్లం, ఆలుగడ్డ, పసుపు తదితర నేలలోపల పండే పంటలకు అనువైనవి. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, శంకర్‌పల్లి ప్రాంత భూములు కూరగాయల సాగుకు అనుకూలం. కరీంనగర్ మిడ్‌మానేరు కింద వరి సాగు బాగుంటుంది. అయితే ఇలాంటి ప్రత్యేకతలేవీ లేని భూమి నాది.

## మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు..

నేను కొనుగోలు చేసిన భూమిలో అప్పటిదాకా ఎవరూ సాగు చేయనేలేదు జేసీబీలు, డోజర్లతో ఈ భూమిని చదును చేసి వ్యవసాయానికి అనుకూలంగా మలిచాను. వ్యవసాయంలో ఏదో చేయాలని, రైతు బతుకులు బాగుపడాలని తపన అయితే ఉన్నది కానీ, ఏం చేయాలనేది నాకు కూడా అప్పటివరకు పెద్దగా





తెలియదనే చెప్పాలి. అయితే.. ఏ పంట వేస్తే ఎప్పుడు కోతకు వస్తుంది, ఎప్పుడు మార్కెట్‌లో మంచి ధర వస్తుందనే పరిజ్ఞానం మాత్రం ఉంది. వ్యవసాయాధికారులను ఆహ్వానించి వారి సలహాలు, సూచనలు తీసుకున్నా. కొందరు రైతులను తీసుకొచ్చి ఈ భూమిని చూపించి... అప్పుడు వాళ్లు లేవనెత్తిన సందేహాలను అధికారుల ముందుంచాను. అలా అలా అనేక విషయాలు తెలిసి వచ్చినయ్. సాగు మొదలుపెట్టినప్పటి నుంచి ఓ అరవై, డెబ్బై సార్లు వ్యవసాయాధికారులు, రైతులు నా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రకరకాల పంటలపై తమ అనుభవాలను వివరించారు. సందేహాలను వ్యక్తం చేశారు. ఇలా సాగుకు సంబంధించి బోలెడంత జ్ఞానం, ఆలోచన వచ్చింది. ఒక్క పంట తీసిన తర్వాత నా ఆలోచనల పదును మరింత పెరిగింది. క్రమంగా నా వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించే నేతలు, అధికారులు, రైతుల సంఖ్య మరింత ఎక్కువైంది. కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు కూడా నా వ్యవసాయ క్షేత్రానికి వచ్చారు. నేను అనుసరిస్తున్న విధానాలు చెబితే ఆశ్చర్యపోయేవారు. నా క్షేత్రాన్ని సందర్శించి సాగులో కొత్త మెళకువలను నేర్చుకున్న రైతుల్లో తక్కువలో తక్కువగా ఓ పది శాతం మంది రైతులు ఆశ్చర్యపోయే రీతిలో అద్భుత ఫలితాలు సాధించారు. ప్రతి దశలో నేను వారికి గైడెన్స్ అందించాను.

## మూసపద్ధతులు వీడితే లాభాలే లాభాలు

రైతులు మూసపద్ధతుల్లో వెళితే లాభముండదు కదా.. కేవలం పంట పండించగానే సరిపోదు.. కొత్తకొత్త విధానాలకు అలవాటు పడాలి. వాళ్లలో తాము అభివృద్ధి చెందుతున్నామన్న భావన కూడా కలగాలి. ఇలా సక్సెస్ అయిన రైతుల ఇళ్లకు తరచూ వెళ్లేవాడిని. వచ్చిన డబ్బులను ఏం చేస్తారని వాళ్లను అడిగేవాడిని. సాధారణంగా అందరు రైతులూ.. అప్పు ఉన్నదని, అప్పుతీర్చి, పంటకు పెట్టుబడి కోసం కొంత మొత్తం ఉంచుకోవాలనే చెప్పేవారు. కానీ, కుటుంబసభ్యులు ఏం కోరుతున్నారనేది అస్సలు పట్టించుకోకపోయేవారు. నేను


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

వాళ్లకు ఒకటే చెప్పేది.. వెంటనే కొడుకుకు ఒక బైక్ కొనివ్వు.. వీలైతే మారుతి వ్యాన్ కొనివ్వు.. అని. మొదట తటపటాయించినా నేను చెప్పినట్టే కొనిచ్చేవాళ్లు. అలా నామాట విని కనీసం ఓ 30 మంది మారుతి వ్యాన్లు కొనుక్కున్నరు. ఒక్కరు వ్యాన్ కొనుగోలు చేయగానే కొందరు రైతులు నా దగ్గరకు వచ్చి తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసేవారు. రఘునందన్ అన్నా.. ఏం చేసినవ్.. ఆయన ఎప్పుడూ అప్పులు అప్పులు అనేవాడు.. మారుతీవ్యాన్ ఎలా కొన్నాడని అడిగేవారు. దానికి సమాధానం ఆ వ్యాన్ కొనుగోలు చేసిన రైతుతోనే చెప్పించేవాడిని. రఘు సార్ ఫీల్డ్‌కు పోయిన.. టమాట వేసిన. ఎనిమిది లక్షలొచ్చినయ్. నాలుగు లక్షలు అప్పు, రెండు లక్షలు చెల్లె పెండ్లికి, మిగిలిన రెండు లక్షలతో ఈ బండి కొనుక్కున్న... ఇట్లా చెప్పేవాళ్లు. ఇలా నా దగ్గర శిక్షణ పొంది సక్సెస్ అయిన రైతులు సుమారు రెండు వేలకుపైగానే ఉంటారు. ఇది అతిశయోక్తి కాదు.

## అన్నింటికీ మించి శ్రద్ధ అవసరం

ఇంత మంది సక్సెస్ కావడం వెనుక ఒకటే సూత్రం. అదేమీ టెక్నిక్ కాదు. కేవలం శ్రద్ధ. ఎన్ని రోజుల పంట వేస్తున్నామనేది ముందే ఒక అవగాహనతో ఉండాలె. ఆ పంట కాలం 60 రోజులా, 90 రోజులా అనేది నిర్ధారించుకుని అన్ని రోజులూ.. ప్రతి మొక్కను చంటిపిల్లల్లా చూసుకోవాలి. అలాఇలా కాదు.. ఐసీయూలో ఉన్న పసిపిల్లల్లా.. చూసుకోవాలి. నా సూచనలు పాటించాలె. డౌట్ వస్తే నాకు వాట్సప్ మెసేజ్ పెట్టాలె.



సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు పండగ, పబ్బం అనే తేడా లేకుండా ప్రతిరోజు వాళ్ల సందేహాలను నివృత్తి చేసేందుకు నేను అందుబాటులో ఉంటా. ఫోన్ ద్వారానే





వాళ్ల సమస్యలకు పరిష్కారం చెబుతా.

## పైసలు చెట్లకే కాస్తాయి

నేను బలంగా నమ్మే సూత్రం ఒకటుంది. ప్రతిరైతుకు సూచించే విషయం కూడా అదే. పైసలు చెట్లకే కాస్తాయి. ఇది అందరూ రాసిపెట్టుకోవాలె. పైసలేమన్న చెట్లకు కాస్తాయా అని పైసలను ఎక్కువ చేసి మొక్కలను, చెట్లను తక్కువ చేసి మాట్లాడడం అందరికీ అలవాటే. కానీ విషయమేంటంటే ప్రతి చెట్టూ, మొక్కా పైసలు కాసేదే. ఎలాగంటే.. సీజన్‌లో బంతిపూలు షాపూర్ మార్కెట్‌లో కిలో రూ.150కు అమ్ముతారు. ప్రతి బంతిమొక్క కిలో పూలు పూస్తుంది. ఎండాకాలంలో అర కిలో వస్తాయి. అంటే ఇప్పుడు ఎంత లేదన్నా ప్రతి బంతిమొక్క మనకు రూ.100 యిస్తుంది. మా దగ్గర 25వేల మొక్కలున్నాయ్. అన్ని మొక్కల నుంచి పూలు తెంపితే రెండున్నర లక్షల రూపాయలొస్తాయ్. పది చెట్లను మనం సరిగా చూసుకోకపోయినా వెయ్యి రూపాయలు లాస్ అవుతాం. ప్రతి మొక్కను కాపాడుకోవడమే ప్రధానం. ప్రతి మొక్కకూ ఖచ్చితంగా రూపాయల లెక్క ఉంటుంది. ఇది ప్రతి రైతు నేర్చుకోవాల్సిన అంశం.

## సిరులు కురిపించే టమాట

ఏడాది పొడవునా మనం వండుకునే కూరగాయ టమాట. ఒక్కోసారి ఇది కిలో వంద రూపాయలు పలుకుతుంది. ఒక్కోసారి రవాణా ఖర్చులూ రానంతగా రూపాయి, రెండు రూపాయలకు పడిపోతుంది. టమాట రైతు ఈ కాలాన్ని గమనించి సాగు చేయాల్సి ఉంటుంది.

వర్షాకాలం మొదలైనపుడు మార్కెట్‌లో టమాట చాలా తక్కువగా వస్తుంది. దీంతో మంచి డిమాండ్ ఉంటుంది. మంచి ధర వస్తుంది. టమాట రైతు ఈ టైమ్‌లో మార్కెట్‌కు తీసుకెళ్లగలగాలి. అంటే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో టమాట నాటుకోవాలి.


S tv SANDESH

ఎండాకాలంలో ఎండలెక్కువ ఉంటాయని సాధారణంగా రైతులు ఆ సమయంలో కూరగాయల సాగు మీద దృష్టి పెట్టరు. మొక్కను రక్షించుకోవడానికి గ్రీన్‌షేడ్ నెట్ లేదా పాత చీరలను ఉపయోగించి, తాత్కాలిక పందిళ్లు వేసి టమాట మొక్కలకు నీడ కల్పించాలి. దీని వల్ల మండుటెండలో మొక్కకు గొడుగు పట్టినట్టు ఉంటుంది. ఈ కాలంలో సాగు చేస్తే వర్షాకాలం ఆరంభంలో టమాట చేతికొస్తుంది. 90 నుంచి 120 రోజుల పంట అయిన టమాటను ఒకేసారి నాటకుండా టమాట సాగు చేద్దామనుకున్న భూమిని నాలుగు భాగాలుగా విభజించుకోవాలి. ఒక ఎకరా భూమిని తీసుకుంటే పదివేల మొక్కలను నాటవచ్చు. ఈ భూమిలో మొదట పది గుంటల్లో 2500 టమాట మొక్కలను నాటుకోవాలి. పది రోజులు విరామమిచ్చి మరో పది గుంటల భూమిలో మరో 2500 మొక్కలు, ఇలా నాలుగు విడతల్లో మొత్తంగా నలభై రోజుల విరామంతో నాలుగు దఫాలుగా ఎకరం భూమిలో టమాటను నాటుకోవాలి. ఒకసారి నాటుకున్న టమాట మొక్క నాలుగు నుంచి ఆరు సార్లు దిగుబడినిస్తుంది. ఈ లెక్కన ఎకరం భూమిలో పండించిన టమాటను కనీసం 16 సార్లు.. కాలం అనుకూలిస్తే 24 సార్లు మార్కెట్‌కు తీసుకెళ్లవచ్చు. ఒక దఫాలో నాటిన టమాటకు తెగుళ్ల సోకినా, ధర రాకపోయినా మిగతా మూడు దఫాల్లో సాగు చేసిన పంట మనకు కలిసి వస్తుంది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో నాటుకున్న టమాట.. జూన్, జులై, ఆగస్టు నెలల్లో దిగుబడినిస్తుంది. ఈ కాలంలో టమాట సాగు





చేయడం వల్ల ఎకరాకు 25 నుంచి 30 టన్నుల దిగుబడి వచ్చి హోల్‌సేల్‌గా కిలో రూ.15 నుంచి రూ.20 వరకు అమ్ముడుపోతుంది. నికరంగా ఎకరం భూమిపై మూడు లక్షల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుంది. ఇది గడిచిన పదేళ్ల కాలంలో నేను మార్కెట్‌ను అవగాహన చేసుకుని చెబుతున్న మాట. ఈ విధానాన్ని అనుసరించి ఒక్క టమాటతోనే లక్షాధికారులైన రైతులు వేల సంఖ్యలో ఉన్నారు.

నర్సాపూర్ సమీపంలోని ఓ రైతు ఏకంగా ఏడెకరాల భూమిలో టమాట సాగు చేసి కోటీ ముప్పయ్ లక్షలు సంపాదించాడు. బలరాం అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్... నెలకు లక్షాయాభై వేల రూపాయల జీతం. అటు ఉద్యోగం చేస్తూనే శంకరపల్లి దగ్గర ఐదెకరాల్లో టమాట సాగు చేశాడు. ముప్పైఐదు లక్షల రూపాయలు ఆర్జించాడు. ఇది ఆయన జీతం కన్నా చాలా రెట్లు ఎక్కువ.

ప్రతి రైతు ఇలా చేస్తే లక్షల్లో పన్ను కట్టే స్థితికి చేరుతాడు. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. అదేమంటే... మన జేబులోంచి 50 రూపాయల నోటుపడిపోతే ఊరుకుంటామా? కచ్చితంగా వెతికి పట్టుకుంటాం. అదే చిరిగిపోతే అతికి చెల్లుబాటు అయ్యేలా చూస్తాం. అలాగే నోటును ఎంత జాగ్రత్తగానైతే చూసుకుంటామో.. మొక్కలనూ అలాగే చూసుకోవాలి. ఇది నేను రైతులకు చెప్పే ప్రధాన అంశం.



## ఆకుకూరలతో త్వరగా లాభాలు

మార్కెట్‌కు దగ్గరగా ఉన్న రైతులు 45 నుంచి 65 రోజుల్లో చేతికి వచ్చే ఆకుకూరలను పండించుకోవడం వల్ల చాలా లాభముంటుంది. దీనిలోనూ పంట మార్పిడి విధానం తప్పనిసరి. పాలకూర, బచ్చలికూర, మెంతెం కూర, పుదీనా, కొత్తిమీర, సోయికూర.. ఇలా ఆకు కూరలన్నీ కూడా మంచి ఆదాయాన్నిస్తాయి. ఎండాకాలంలో, పెళ్లిళ్ల సీజన్‌లో ఆకుకూరలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆ టైమ్‌లో మార్కెట్‌కు తీసుకెళ్లగలిగేలా ప్రణాళిక వేసుకుని రైతులు ఆకుకూరల సాగు ఆరంభిస్తే ఎకరానికి రెండు నెలల్లోనే రెండు లక్షల రూపాయల వరకు వచ్చే అవకాశమున్నది. మార్కెట్‌కు 30 నుంచి 40 కిలోమీటర్ల లోపు పంటచేలున్న రైతులకు ఇది లాభసాటిగా ఉంటుంది.

## మార్కెట్‌పై అవగాహన లేని రైతన్న

సాధారణంగా రైతులందరి దృష్టి పంట పండించడం మీదనే ఉంటుంది. చీడపీడల నుంచి పంటను రక్షించుకోవడానికి తన శ్రమను, శక్తిని వినియోగిస్తాడు. తీరా పంట చేతికొచ్చాక మార్కెట్‌కు తీసుకెళితే సరైన ధర రాదు. చేసిన అప్పులు తీరవు. వ్యవసాయం దండగనే భావన కలుగుతుంది. కానీ తాను పండిస్తున్న పంటకు ఏ నెలలో మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉంటుందో తెలిసి, దానికి అనుగుణంగా పంట సాగును ప్రారంభిస్తే రైతు తప్పనిసరిగా లక్షాధికారి అవుతాడు.

## నేరుగా అమ్ముకుంటేనే లాభం

హైదరాబాద్‌లో, చుట్టుపక్కల ప్రాంతాల్లో బోలెడన్ని మార్కెట్లు ఉన్నాయి. వంటిమామిడి, శంషాబాద్, శంకర్‌పల్లి, బోయినపల్లి, చేవెళ్ల, వికారాబాద్, మాదన్నపేట్ మార్కెట్లు చాలా పెద్దవి. వీటితో పాటు తొమ్మిది రైతు బజార్‌లు ఉన్నాయి. వీటిల్లో రైతులు తాము పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లను నేరుగా అమ్ముకుంటే మంచి లాభాలుంటాయి. కానీ, చాలా మంది రైతులు ఓపిక లేక దళారులకు అంటగడుతుంటారు. నేరుగా తామే అమ్మడం వల్ల ఇటు రైతుకు, అటు వినియోగదారులకు లాభసాటిగా ఉంటుంది.

## పురుగు మందులతో రోగాలు, ప్రాణ నష్టం

అంతర్జాతీయ అభివృద్ధి మరియు పరిశోధనా సంస్థ ఐడీఆర్‌ఐ అంచనాల ప్రకారం.. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పురుగుల మందు కారణంగా ఏటా పదివేలకు మందికి పైగా మరణిస్తున్నారు. నాలుగు నుంచి ఐదు లక్షల మంది వివిధ రోగాల బారిన పడి శక్తిహీనులుగా మారుతున్నారు. మరోవైపు అధిక ఉత్పత్తి పేరిట పోషకాలు లేని విత్తనాలను కంపెనీలు విక్రయిస్తున్నాయి. రైతులు కూడా ఆధునిక వ్యవసాయం పేరిట వాటి కోసం పరుగులు తీస్తున్నాడు. జపాన్‌కు చెందిన నోబుల్ బహుమతి విజేత, ఎట్టినార్ గ్రంథ రచయిత మసానోబు ఫకౌక ఒక సందర్భంలో మాట్లాడుతూ.. అధిక విత్తనోత్పత్తి విత్తనాలు ఆటంబాంబుల కంటే ప్రమాదకరమైనవని హెచ్చరించారు. రసాయనిక క్రిమిసంహారక మందులు నేలను, నీటిని, గాలిని కలుషితం చేస్తున్నాయి. అందుకే నేడు ప్రతిఒక్కరూ అనారోగ్యం పాలవుతున్నారు. రసాయనిక వ్యవసాయం రైతాంగాన్ని అప్పులపాలు


S tv SANDESH

చేస్తున్నది. అందుకే ఇండోనేషియాలో క్రిమిసంహారక కంపెనీలన్నింటిని మూసివేయించారు. ఇక్కడా అదే పరిస్థితి రావాలి. దుష్ప్రభావాల దృష్ట్యా, భావితరాల మనుగడ దృష్ట్యా అధిక ఖర్చుతో, అధిక శ్రమతో కూడిన రసాయనిక వ్యవసాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. నలభై సంవత్సరాలుగా రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ పద్ధతులను ఇప్పుడు సమీక్షించుకోవల్సిన సందర్భం ఆసన్నమయింది. ఆరోగ్యకర సాగును పునరుద్ధరించాల్సిన అవసరం అత్యావశ్యకంగా మారింది. పంట దిగుబడి వచ్చినపుడు ఎవరి బిక్ష మీదనో ఆధారపడకుండా, డిమాండ్ ఎక్కడ ఉంటే అక్కడికి తన సరకును ఎగుమతి చేయాల్సి ఉంది. అప్పుడే రైతుకు లాభం, మనుగడ సాధ్యమవుతుంది.



## ఫర్టిలైజర్‌లతో భూసారం నాశనం

దేశంలో 1970లో హరితవిప్లవం మొదలైనప్పటి నుంచి రకరకాల ఫర్టిలైజర్‌ల వాడకం పెరిగింది. అధిక దిగుబడుల ఆశకు యూరియా, పొటాష్, సూపర్ ఫాస్పేట్.. తదితరాలను వాడి భూసారాన్ని నాశనం చేశారు. ఇవేమీ లేనపుడు మన పెద్దలు ఆరోగ్యకర వ్యవసాయం చేశారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నారు. ఇప్పటికే విషతుల్యమయిన భూమిలో ఒకేసారి ఆర్గానిక్ సాగు అనేది సాధ్యం కాదు. భూమి కూడా సహకరించదు. శ్రీలంక లాంటి అనేక దేశాలు ఇలా ఒకేసారి ఆర్గానిక్ వైపు మళ్లి దెబ్బతిన్నాయి. కానీ అంచెలంచెలుగా సేంద్రియం వైపు మళ్లిన మన సిక్కిం రాష్ట్రం అద్భుత ఫలితాలు సాధించింది. అక్కడ ఒక్క ఫర్టిలైజర్ బ్యాగ్ కూడా వాడరు అక్కడి రైతులు. అందరూ ప్రకృతి వ్యవసాయమే చేస్తారు.

## ప్రకృతి సేద్యం(ఆర్గానిక్)తో మంచి లాభాలు

ప్రకృతి సేద్యం, సేంద్రియ (ఆర్గానిక్) సేద్యం ద్వారా పండించిన పంటకు మార్కెటింగ్ కష్టమని, దిగుబడి చాలా తక్కువగా వస్తుందని చాలామంది రైతులు అంటుంటారు. ఆర్గానిక్ పంటకు ఎక్కడైనా మంచి డిమాండ్ ఉంటుంది. హైదరాబాద్ లాంటి నగరాల్లో, జిల్లా కేంద్రాల్లో ఆర్గానిక్ స్టోర్స్ ప్రత్యేకంగా ఏర్పాటవుతున్నాయి. ఆ స్టోర్స్‌తో ఏకలవ్య ఫౌండేషన్ వంటి కొన్ని సంస్థలు ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. రైతులు తమకున్న సమాచారంతో కానీ, గూగుల్‌లో వెతికి కానీ అలాంటి స్టోర్స్ సమాచారం తెలుసుకుని వాటికి తమ ఉత్పత్తులను విక్రయించాలి.

## సేంద్రియ పంటకు మూడింతల ధర

మనం సాగు చేసిన పంటలో ఎలాంటి విషతుల్య ఫర్టిలైజర్లు వాడలేదని రుజువయ్యాక మంచి ధర చెల్లిస్తారు. ఒక్కోసారి మూడింతల ధర వస్తుంది. అలాంటపుడు సగం దిగుబడి వచ్చినా రైతు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. పైగా రానున్న రోజుల్లో డాక్టర్లు మందుల చీటిపై మందులకు బదులుగా ప్రకృతి సేద్యం ద్వారా పండించిన పంటలే తినాలని రాసే పరిస్థితి తప్పకుండా వస్తుంది. ఈ మందులు ఫలానా మందుల షాపులో దొరుకుతాయని ప్రిస్క్రిప్షన్‌పై ఉన్నట్టే.. ఫలానా స్టోర్‌లో ప్రకృతి సేద్యం కూరగాయలు, ధాన్యం దొరుకుతుందని పేర్కొనే పరిస్థితి కూడా తప్పక వస్తుంది.

ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే.. యాభై



ఏళ్ల క్రితం పూర్తిగా ఆర్గానిక్ సాగు మాత్రమే ఉండేది. అప్పటి మనుషులకు రోగమనేదే తెలియదు. ఇప్పుడు మనమందరం మందులు చల్లిన తిండి తింటున్నాం. రోగాలు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఇప్పటికైనా ప్రకృతి వ్యవసాయంలోకి మారకుండా ఇలాగే కొనసాగితే రేపటి తరం మొత్తం పూర్తిగా విషతుల్య ఆహారమే తింటుంది. ప్రతి రైతు మనిషిని బతికించే తిండి అందించేలా సాగు చేపట్టాలి కానీ, విషమిచ్చే శత్రువుగా మారకూడదు. అన్నదాతగా మాత్రమే కాదు.. ఆరోగ్యదాతగా కూడా రైతు మారాలన్నది నా కోరిక

## ఆశ్చర్యపోయిన గవర్నర్ నరసింహన్

ఓసారి గవర్నర్ నరసింహన్ గారు నన్ను రాజ్‌భవన్‌కు పిలిపించారు. వ్యవసాయం గురించి చాలాసేపు చర్చించేవారు. మీరేమో ఎక్కువ డబ్బులొస్తాయ్ అంటారు. మరి రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తున్నది? వాళ్లు కూడా మీలాగే సంపాదించవచ్చు కదా.. అని ప్రశ్నించారు. రైతు సరైన పద్ధతులను పాటించకపోవడం, ప్రణాళిక లేకపోవడం, పంటల పట్ల శ్రద్ధ లేకపోవడం తదితర కారణాలను గవర్నర్‌కు వివరించాను. చెప్పడం వేరు, చేయడం వేరు సార్.. నేను పైసలు చెట్లకు కాస్తాయంటే ఎవరికైనా నవ్వొస్తుంది. కానీ చెట్లకు ఎలా కాస్తున్నయో నేను చూపిస్తున్నాను కదా. నేను అంతగా కష్టపడ్డాను.. పొద్దుగాల ఆరు గంటలకు వ్యవసాయక్షేత్రానికి వచ్చి ప్రతిదీ దగ్గరుండి చూసుకునేవాడిని.. ఆ కష్టానికి ప్రతిఫలమే నేను అనుభవిస్తున్నాను అని చెబితే ఆశ్చర్యపోయేవారు.

ఒక్కో మనిషికి ఎంజాయ్ చేయడమనేది ఒక్కో రకంగా ఉంటుంది. ఒకరికి సినిమా చూస్తే సంతోషంగా ఉంటుంది. కొందరికి మద్యం తాగితే, మరికొందరికి డ్యాన్స్ చేస్తే.. కొందరికి డబ్బులు సంపాదిస్తే.. ఇలా ఒక్కొక్కరి అభిరుచి ఒక్కోలా ఉంటుంది. నేను మాత్రం వ్యవసాయాన్ని ఎంజాయ్ చేస్తా. అన్నం పెట్టే వృత్తి ఇది. మనిషికి బతుకునిచ్చే వృత్తి ఇది. తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి సాధించడంపైనే నా ఫోకస్ ఉంటుంది.

సాగు మొదలు పెట్టిన తర్వాత.. నాకు సేంద్రియ పద్ధతులు పాటించాలనే ఆలోచన వచ్చింది. విషపూరితమైన రసాయన ఎరువులను వాడడం మానేసి, వీలైనంత వరకు మంచి ఆహారాన్ని ప్రజలకు అందజేయాలనే ఆలోచన వచ్చింది. నా క్షేత్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన రైతులు.. మీరేమో తక్కువ పెట్టుబడి అంటున్నారు... మరి పురుగుల మందుకు ఎక్కువ డబ్బులు అవుతాయి కదా? అని ప్రశ్నించేవారు. పురుగుల మందులను, కషాయాలను నేనే సొంతంగా తయారు చేసుకుంటాను. దీనికి అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ.

## తక్కువ ఖర్చుతో జీవామృతం తయారు

ముందుగా జీవామృతం తయారు చేయడం మొదలుపెట్టినం. దాంతో పాటు రాజేంద్రనగర్ యూనివర్సిటీ వాళ్లు అభివృద్ధి చేసిన బ్యాక్టీరియాకు సంబంధించిన ట్రైకోడెర్మా, సుడోమో వంటివి కూడా


S tv SANDESH

తీసుకువచ్చినం. పశువుల ఎరువులో కలిపి చల్లినం. దీంతో పాటు మా వంటశాలలో మిగిలిన వ్యర్థాలు.. కూరగాయలు, బియ్యం కడిగిన నీళ్లు, మిగిలిపోయిన పెరుగు, పులిసిన చల్ల.. వీటన్నింటినీ పంటలపై స్ప్రే చేసినం. ఒక లీటర్ పులిసిన పెరుగుకు 200 గ్రాముల బెల్లం కలిపి, దానిలో రాగి చెంబును కానీ, రాగి చెంచాను కానీ వేసి ఉంచితే వారం రోజుల్లో బ్యాక్టీరియా మరింత వృద్ధి చెందుతుంది. మైక్రో న్యూట్రియంట్స్ పెరుగుతాయి. ఈ విషయాన్నే రైతులకు వివరించాం. బోరాన్, మెగ్నీషియం వంటి స్ప్రేలు వాడకుండా మేం చెప్పిన పెరుగు ఎరువును వాడడం వల్ల పూత రాలిపోవడం చాలా వరకు తగ్గిపోయింది. ఏ పూవు మీదయినా, ఏ పంట మీదయినా పూత దశ నుంచి కాత దశ దాకా ఈ బ్యాక్టీరియా డెవలప్ అయిన మజ్జిగను స్ప్రే చేయడం వల్ల పంటకు సోకే వ్యాధులన్నీ చాలా వరకు అదుపులోకి వస్తాయి. మేమయితే ఆవు పిడక బూడిదను నీళ్లలో కలిపి స్ప్రే చేస్తాం. అది మొక్కకు అతి పెద్ద రక్షణ కవచంగా మారుతుంది. అన్నం వండి వార్చిన గంజి ఆరు లీటర్లు తీసుకుని 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేస్తే ఆకు మీద సన్నని లేయర్ ఏర్పడుతుంది. ఆకు మీద ఉన్న పురుగు చనిపోతుంది. చెట్టు బలంగా మారుతుంది.








## వేపనూనె, చేపల వ్యర్థాలతో బోలెడు లాభాలు

మొక్క ఆరోగ్యంగా ఉండడం ఎంత అవసరమో.. మంచి పూత పూయడం కూడా అంతే అవసరం. దానికి తోడు.. పూవులు తేనెటీగలను ఆకర్షించాలె. అందుకు అనుగుణంగా పూలను మనం డెవలప్ చేయాల్సి ఉంటుంది. ఫంగీసైడ్స్, పెస్టిసైడ్స్, ఇన్‌సగ్నిసైట్స్ వాడకుండా రైతులు తక్కువ ఖర్చుతో.. వేపనూనెను పిచికారీ చేయాలి. చేపల వ్యర్థాలను తీసుకువచ్చి, అందులో బెల్లం వేసి కొన్ని రోజులు మురగపెట్టాలి. దీంతో ఎన్నో ఉపయోగకరమైన న్యూట్రియెంట్స్ డెవలప్ అవుతాయి. ఆ ద్రవాన్ని పంటలపై స్ప్రే చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. మేము దీని గురించి రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించాం.


మా వ్యవసాయ క్షేత్రానికి సంగారెడ్డి జిల్లా రైతులు మాత్రమే కాకుండా, తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి, ఒరిస్సాతో పాటు పలు రాష్ట్రాల నుంచి రైతులు, అధికారులు వచ్చి చూసి వెళ్లారు. మేం అనుసరిస్తున్న విధానాలు చూసి ఆశ్చర్యచకితులయ్యారు.

## బంతిసాగును పరిశీలించిన ఆస్ట్రేలియా సైంటిస్టు

మేం బంతిపూలు సాగు చేస్తున్న తీరును చూసేందుకు ఆస్ట్రేలియా నుంచి ఓ సైంటిస్టు వచ్చారు. మూడు రోజులు ఇక్కడే ఉండి మా క్షేత్రాన్ని, మేం అనుసరిస్తున్న విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తెలంగాణలో ఇంతమంచి పరిస్థితి వస్తుందని అనుకోలేదని ప్రశంసించారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో బంతిపూల సాగు కేవలం 1.6 శాతమే. దాన్ని ఈ రోజుకు 15 నుంచి 18 శాతానికి పెంచగలిగాం. బంతిసాగుపై రైతుల్లో చాలామటుకు అవగాహన కలుగుతున్నది. ఎప్పుడూ వరి పంట అని కాకుండా వాణిజ్య పంటల వైపు మళ్లుతున్నారు.

## బంతిసాగుకు బాట చూపిన బతుకమ్మ

మేం బంతిపూలు సాగు చేయడానికీ పెద్ద చరిత్రే





ఉన్నది. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న వేళ..

కేసీఆర్ గారి కూతురు కల్వకుంట్ల కవిత గారు బతుకమ్మ పండుగను ఊరూరా నిర్వహించడం ఆరంభించారు. హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. పది టన్నుల పూలు కావాలి. హైదరాబాద్‌లో సరిపడా లేవు. ప్రత్యామ్నాయం.. బెంగళూరు నుంచి తీసుకురావడమే. కానీ అక్కడ కూడా చెప్పుకోతగిన స్థాయిలో అందుబాటులో లేవు. తీసుకురావడమూ చాలా కష్టమయింది. దీంతో మనమే బంతిపూలను సాగు చేయొచ్చు కదా అనే ఆలోచనకు బీజం పడింది. సంగారెడ్డిలో ఉన్న హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ సోమేశ్వర్రావును సంప్రదించి.. హార్టికల్చర్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి సూచనలతో తొలుత ఒక ఎకరం భూమిలో బంతిసాగు ఆరంభించాం. ఈస్ట్‌వెస్ట్ కంపెనీ నుంచి విత్తనం తెప్పించుకొని ఇక్కడే సొంతంగా నర్సరీ ఏర్పాటు చేసి బంతిని పండించాం. పంట బాగా వచ్చింది. ఆ తర్వాత ఎనిమిది ఎకరాల్లో బంతిపూల సాగు చేసినం. అప్పటి నుంచి ఎల్‌బీ స్టేడియంలో బతుకమ్మ పండుగ, వరంగల్‌లోని భద్రకాళీ అమ్మవారి ఆలయం వద్ద, వేములవాడలో బతుకమ్మ పండుగకు.. ముఖ్యమైన అన్ని ప్రాంతాలకు ఇక్కడి నుంచే బంతిపూలు పంపడం ఆరంభించాం. నా సూచనలు పాటిస్తున్న రైతులందరితోనూ బంతిసాగు చేయించి రాష్ట్రమంతటికీ





సరఫరా చేస్తున్నాం. ఈ రోజుకు మన రాష్ట్రంలో 18 శాతం వరకు బంతిపూలను మనమే సాగు చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా సప్లయ్ చేయగలుగుతున్నాం. కేవలం బంతిపూల సాగుతోనే చాలా మంది రైతులు లాభాలు గడించారు. వాళ్లు ఇప్పుడు కార్లలో తిరుగుతున్నారు. అవే కార్లలో పూలను గుడిమల్కాపూర్ పూలమార్కెట్‌కు తరలిస్తున్నారు.

## ఆ పెద్దావిడ దీవెన మరిచిపోలేనిది

నేను ఇంతకుముందు చెప్పాను కదా.. కార్లు, బైక్‌లు కొనుక్కునేలా చేసిన విషయం. అది చాలా ప్రాంతాల్లో హైలైట్ అయింది. నేను ఆయా ఊళ్లకు వెళితే మూడునాలుగు వందల మంది రైతులు నా దగ్గరికి వస్తారు. వాళ్లతో మాట్లాడుతుంటే వచ్చే ఆనందమే వేరు. వాళ్ల ఆశీర్వాదం మనకు తోడుంటుంది. ఒక ఊళ్లో ఒక పెద్ద మనిషి.. వయసు 70 పైనే ఉంటుంది. ఆమె నా దగ్గరకు వచ్చి.. నా కొడుకు మనవరాలి పెండ్లి చేస్తడో లేదోనని భయపడినా.. అన్నది. ఎందుకంటే... ఆమె కొడుక్కు వైకల్యం ఉన్నది. ఆమె మనవడు నా దగ్గర శిక్షణ తీసుకుని బంతిపూల సాగు ఆరంభించాడు. ఒకే పంటపై ఏడు లక్షల రూపాయలు సంపాదించాడు. చెల్లెలి పెళ్లి చేశాడు, అప్పు తీర్చాడు. వాళ్ల దగ్గర మరో మూడు లక్షలు మిగిలినయ్. ఆ పెద్దావిడ ఇదంతా చెబుతూ నా దగ్గరికి వచ్చి హత్తుకుని నా నుదుటి మీద ముద్దు పెట్టింది. నా మనవడిని ప్రయోజకుడిని చేసినవ్ బిడ్డా.. నిన్ను ఎన్నటికీ మరిచిపోను. అంటూ ఆశీర్వదించింది. ఈ సాగు విప్లవం ఎంత దాకా వచ్చిందంటే ఆఖరుకు ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు వ్యవసాయం బాట పట్టేలా చేసింది.

## పంట రక్షణ చర్యలు ముఖ్యం

పంట సాగుతో పాటు వాటికి సోకే చీడపీడలపైనా దృష్టి పెట్టడం అవసరం. దీన్ని సకాలంలో గుర్తించాలంటే మొక్కల మధ్యలో జిగురు (బంక) పూసిన పసుపుపచ్చని అట్టలను లేదా ప్లాస్టిక్ కవర్లను వేలాడదీయాలి. కాయగూరలు, ఆకుకూరలు, ఇంకా ఏమైనా పండించే చేలల్లో వీటిని ఉంచడం వల్ల తెల్లదోమ, నల్లదోమ, ఇంకా ఏదైనా కీటకాలు వస్తే జిగురుపూసిన అట్టకు అతుక్కుపోతాయి. దీని వల్ల వాటి ఉధృతి ఏ స్థాయిలో ఉందో తెలిసిపోతుంది. తద్వారా మనం దాన్ని



నిరోధించేందుకు అవసరమైన కషాయాన్ని తయారు చేసుకొని పిచికారీ చేస్తే పంట నష్టాన్ని నివారించవచ్చు. జిగురు పూసిన అట్టలను వాడకపోతే నష్టం జరిగేదాకా మనకు అర్థం కాదు. పూర్తిగా పంట దెబ్బతిన్నాక ఎలాంటి మందులు వాడినా ఉపయోగం ఉండదు. తెగుళ్ల కానీ, దోమలు కానీ రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ.. వారానికి ఒకరోజు వేప నూనెను మొక్కలపై పిచికారీ చేస్తే చీడపీడల నుంచి రక్షణ లభించడమే కాకుండా మొక్క ఆరోగ్యంగా ఉంటుంది. అదేవిధంగా ఆకుకూరలు గానీ, కూరగాయలు గానీ పండించే రైతులు తేనెటీగలను ఆకర్షించేందుకు బంతిపూలను సాగు చేస్తే వాటి నుంచి చాలావరకు ఉపశమనం లభిస్తుంది.

## పిచ్చుకలు లేకనే చీడపీడల వ్యాప్తి

పంటను రక్షించేవి పిచ్చుకలు. చిన్నపురుగు వాలినా అవి లటుక్కున అందుకుని తింటాయి. దాని వల్ల పంట భద్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది. కానీ ఇప్పుడా పిచ్చుకలు ఎక్కడా కనిపించడం లేదు. సెల్‌ఫోన్ టవర్ల రేడియేషన్ వల్ల వాటి ఉనికి కనుమరుగయింది. దాంతో పంటపై పురుగులు తినే ప్రాణులే లేక పంట మొత్తం పాడవుతున్నది. తెగుళ్లు పెరిగిపోతున్నాయి. పంట దిగుబడి తగ్గిపోతున్నది. పంటలో నాణ్యత కొరవడుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో వేపనూనెను వారానికోసారి పంటపై పిచికారీ చేయడం వల్ల తెగుళ్లు, పురుగులు చాలా వరకు తగ్గుముఖం పడతాయి.

## కార్తెల పరిజ్ఞానం (బాక్స్)

**ఉపగ్రహ సమాచారం అందుబాటులో లేని కాలంలోనే నిత్య పరిశీలనతో వాతావరణాన్ని అంచనా వేస్తూ వ్యవసాయం చేశారు మన రైతులు.**

మన పూర్వీకులు మనకు 27 నక్షత్రాలను పరిచయం చేశారు. ఆ 27 నక్షత్రాల పేర్లతో ఏడాదిని 27 కార్తెలుగా విభజించారు. సాధారణంగా కార్తె సుమారు 14 రోజులు ఉంటుంది. ఆయా కార్తెల్లో వాతావరణం తీరు, దానికనుగుణంగా చేయాల్సిన, చేయకూడని పనులను మనకు అర్థం అయ్యేలా సామెతలతో చెప్పారు. ఈ కార్తెలలో కురిసే వర్షపాతాన్ని బట్టి ఆ ఏడు అతివృష్టా, అనావృష్టా లేక సామాన్య వర్షమా అనేది చెప్పారు.

మృగశిరకార్తె ఆషాఢమాసంలో జూన్ 8 నుంచి 21 మధ్య వస్తుంది. వస్తూనే తొలకరి వానలు తెస్తుంది.



'మృగశిర కురిస్తే ముంగిళ్లు చల్లబడతాయి,

మృగశిర చిందేస్తే మిగిలిన కార్తెలు కురుస్తాయి. మృగశిర వర్షిస్తే మఖ గర్జిస్తుంది, మృగశిరలో తొలకరి వర్షిస్తేనే మఖకార్తెలో వర్షాలు పడతాయి, మృగశిర చిందేస్తే ముసలెద్దు రంకె వేస్తుంది. మృగశిరలో వేసిన పైరు మేలు చేస్తుంది' అంటూ పలు సామెతలు వాడుకలో ఉన్నాయి. ఇవన్నీ సేద్యంలో మృగశిర ప్రాధాన్యాన్ని చెబుతాయి.

ఆరుద్ర (జూన్ 22- జూలై 5) కార్తెలో వర్షాలు ఎక్కువ పడడం పంటకు చాలా అవసరం. ఆ అవసరాన్ని తెలిపేవే.. 'ఆరుద్ర వాన అదను వాన, ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం ఉండదు, ఆరుద్రకార్తె విత్తనానికి - అన్నం పెట్టిన ఇంటికి చెరుపు లేదు, ఆరుద్రలో అడ్డెడు చల్లితే సులువుగా పుట్టెడు పండుతాయి' లాంటి సామెతలు వాడుకలో ఉన్నాయి.

పునర్వసు (జూలై 6- 19), పుష్యమి (జూలై 20- ఆగస్టు 2) కార్తెల్లో వర్షిస్తే పూరెడుపిట్ట అడుగైనా తడవదు' అనే సామెత ఈ రెండు కార్తెల సమయాల్లో తక్కువ వానలు కురుస్తాయని చెబుతున్నది.

ఆశ్లేష కార్తె(ఆగస్టు 3-16)లో నాన్పుడు వర్షం కురుస్తుంది. నాట్లు కూడా త్వరగా సాగుతాయి. అధిక వర్షం.. సాగు పనులకు ఆటంకం కలిగిస్తుంది. అరికాలు తడిసేంత వర్షం నాట్లకు అనుకూలం. అందుకే 'ఆశ్లేషలో ఊడిస్తే అడిగినంత పంట, ఆశ్లేషలో అడ్డెడు చల్లడం మేలు అనే సామెతలు వాడుకలో ఉన్నాయి.

మఖ (ఆగస్టు 17-30) శ్రావణంలో వస్తుంది. వానలు ఎక్కువ. 'మఖలో మానెడు చల్లడం కన్నా ఆశ్లేషలో అడ్డెడు చల్లడం మేలు, మఖలో చల్లిన విత్తనాలకు మచ్చలు పడతాయి, మఖ ఉరిమితే వెదురు మీద కర్రయినా పండుతుంది' లాంటివి ఈ కార్తె గురించి తెలియచేస్తాయి.

ముందు వచ్చే కార్తెలలో వర్షాలు అంతగా కురవకపోయినా వర్ష రుతువులో వచ్చే మఖ, పుబ్బ (ఆగస్టు 31- సెప్టెంబరు 13) కార్తెలలో తప్పక కురవాలి. లేకపోతే క్షామం తప్పదు. 'మఖ, పుబ్బలు వరుపయితే మహా క్షామం, మఖలో పుట్టి పుబ్బలో మాడినట్లు' (పుట్టగొడుగులు మఖలో పుట్టి పుబ్బలో మాడిపోతాయి. ఏదైనా స్వల్పకాలంలోనే అణిగిపోతే దీనిని వాడతారు) 'పుబ్బలో చల్లడం దిబ్బ మీద చల్లినట్లే' అనే సామెత పుబ్బలో విత్తడం మంచిది కాదని సూచిస్తుంది.

ఉత్తర చూసి ఎత్తరగంప.. ఉత్తర కార్తె సెప్టెంబరు మధ్యలో వస్తుంది. ఖరీఫ్ పంట ఒక దశకు చేరుతుంది. ఈ కార్తె ప్రవేశించే నాటికి వానలు సరిగా పడకపోతే సాగు కష్టం అని చెప్పడమే ఈ సామెత ఉద్దేశం. దీన్ని సూచించేందుకే గంపను ఎత్తి పక్కన పెట్టమని చెప్పారు పెద్దలు. ఉత్తరలో వరినాటడానికి ఆలస్యం అవుతుంది. వేరుశనగ, సజ్జ, పప్పు ధాన్యాలు కూడా ఈ కార్తెలో విత్తకూడదు. జొన్న మాత్రం కొన్ని ప్రాంతాలకు అనుకూలం. ఉలవ అన్ని ప్రాంతాలలో చల్లడానికి మంచి అదును. అందుకే ఉత్తర పదును ఉలవకే అదును' అనే సామెత పుట్టింది. 'ఉత్తర ఉరుము తప్పినా, రాజు పాడి తప్పినా, చెదపురుగుకి రెక్కలొచ్చినా కష్టం, విశాఖ చూసి

విడవర కొంప, ఉత్తర హస్తలు వృష్టికి ప్రమాణం' అన్నారు మన పూర్వీకులు.

ఉత్తర తరువాత వచ్చేది హస్త (సెప్టెంబరు 27- అక్టోబర్ 11). ఆశ్లేషలో నాటిన వరిపంట హస్తకార్తె వచ్చే సరికి అనాకుపొట్ట దశకు వస్తుంది. చిత్తకార్తెలో (అక్టోబరు 11 - 23) చిరుపొట్ట వస్తుంది. వెన్ను చిరుపొట్టతో ఉంటుంది. ఈ సమయంలో నీరు చాలా అవసరం. అప్పుడు వర్షం లేకపోతే పంట చేతికి రావడం కష్టం. 'హస్త కురవక పోతే విత్తినవాడూ, విత్తని వాడూ ఒక్కటే, హస్తకు అనాకుపొట్ట, చిత్తకు చిరాకు పొట్ట. హస్త చిత్తలు ఒక్కటైతే అందరి సేద్యం ఒక్కటే, చిత్త కురిస్తే చింతలు కాస్తాయి, చిత్త, స్వాతులు కురవకపోతే చిగురుటాకులు మాడిపోతాయి'. యథా చిత్త తథా స్వాతి.. చిత్తలో వర్షం ఎలా ఉంటుందో, స్వాతిలో కూడా అలాగే ఉంటుంది. ఈ కార్తెలో సాధారణంగా గాలివానలు వస్తాయి. 'స్వాతివాన చేనుకు హర్షం (మెట్ట ప్రాంతం), చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే వీసానికి పుట్టెడు పండుతానంటుంది జొన్న'

విశాఖ కార్తె వచ్చేటప్పటికి వరి కోతకు సిద్ధంగా ఉంటుంది. వర్షం అవసరం ఉండదు. ఈ అనుభవంతో వచ్చిన సామెత 'విశాఖ కురిస్తే పంటకు విషమే'. అయితే.. మఖ, పుబ్బల్లో చల్లిన ఆముదాలు విశాఖలో పొట్టమీద ఉంటాయి. అప్పుడు వాటికి వర్షం అవసరం. అందుకే 'విశాఖ వర్షం ఆముదాలకు హర్షం' అనే సామెత వాడుకలో ఉంది.

ఇక భరణి (ఏప్రిల్ 27- మే10), కృత్తిక (మే 11-24), రోహిణి (మే25- జూన్ 7)... 'భరణి కురిస్తే ధరణి పండును, కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు,

రోహిణిలో విత్తితే రోటిలో విత్తినట్లే' లాంటివి రైతుల ప్రకృతి పరిశీలనా దృష్టికి నిదర్శనాలు.

ఊరి ముందరి చేను... ఊళ్లో వియ్యం అందిరావు. ఊరికి సమీపంలో చేను ఉంటే ఊళ్లో ఉండేవారు, వచ్చిపోయే వారు, పశువుల బెడద... ఇంత కష్టం ఉంటుంది. ఇక ఊళ్లో వియ్యం సంగతి... భార్యా భర్తలిద్దరిది




ఒకే ఊరయితే ఆ ఇంట్లో విషయం ఈ ఇంట్లో, ఈ ఇంట్లో విషయాలు ఆ ఇంట్లో తెలిసి సంసారం ఇబ్బందికరంగా సాగుతుంది. ఈ సామెత పుట్టుకకు కారణం ఇదే. 'కర్ణునితో భారతం సరి.. కార్తీకంతో వానలు సరి, ఫాల్గుణమాసపు వాన పది పనులకు చెరుపు' ఇలా ఎన్నో సామెతలు పెద్దల జీవితానుభవం నుంచి పుట్టాయి.

**వందల ఏళ్లుగా రైతులకు దారిదీపంగా నిలిచిన ఈ విజ్ఞానం ఇప్పుడు కనుమరుగవుతున్నది. యువతకు ఇప్పటికే చాలా సామెతలు తెలియవు. వ్యవసాయ పనులకు సంబంధించినవి అస్సలు తెలియవు. వీటిని ముందుతరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చితే మనదైన విజ్ఞానం భద్రంగా ఉండడమే కాకుండా అందరికీ ఉపయుక్తంగా ఉంటుంది.**

## సాగుకు క్యాలెండర్ తప్పనిసరి

పంట సాగులో మూస పద్ధతులే రైతును నాశనం చేస్తున్నాయ్. ఏ పంటను ఎప్పుడు సాగు చేయాలో తెలియకపోవడం, క్యాలెండర్ రూపొందించుకోకపోవడం,



ఏ పంటను ఎందుకు పండిస్తున్నామో తెలియకుండా ఉండడమే దీనంతటికీ కారణం. చుట్టుపక్కల వాళ్లు ఏ పంట సాగు చేస్తే అదే తాము కూడా చేయడం.. పక్కన వరి సాగు చేస్తే.. తాము కూడా వరినే నమ్ముకోవడం, ఒకరు పత్తి వేస్తే.. అందరూ పత్తినే సాగు చేయడం.. ఇలా మూస పద్ధతిలో సాగు చేస్తున్నారందరూ. మార్కెట్‌లో ఏ పంటకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది? ఏ సమయంలో మార్కెట్‌కు తీసుకెళ్లగలిగితే మంచి ధర వస్తుంది? అనే అవగాహన దాదాపు ఎవరికీ లేదనే చెప్పొచ్చు. అందుకే నాకునేనుగా వ్యవసాయానికి ఎప్పటికప్పుడు క్యాలెండర్‌ను రూపొందించుకుంటున్నాను.

ఏడాది పొడవునా 365 రోజుల్లో మనం ఎన్ని పంటలు సాగుచేయాలి. ఏ పంట ఎప్పుడు మొదలుపెట్టాలి. పంటను ఎప్పుడు మార్కెట్‌కు తరలించాలి... ఈ విషయాలను రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. సాధారణంగా దసరా, దీపావళి పండుగల సమయానికి బంతిపూలు చేతికి రావాలి. కార్తీకమాసం, అయ్యప్ప స్వాముల దీక్షల వరకూ పూల దిగుబడి కొనసాగాలి. ఆ తర్వాత కూరగాయలకు కొరత ఉంటుంది. అప్పుడు కాకర, బీర, సోర లాంటి తీగజాతి పంటలతో పాటు క్యాబేజీ, క్యాలీఫ్లవర్ సాగు చేయాలి. శివరాత్రి తర్వాతి నుంచి ఎండాకాలం ముగిసే వరకు తర్బూజ, పుచ్చకాయ లాంటి పంటలు చేతికొచ్చేలా ప్రణాళిక రూపొందించుకుని పండించాలి.

వర్షాకాలంలో టమాటకు మంచి డిమాండ్ ఉంటుంది. ఒక్కోసారి కిలో వంద రూపాయలు కూడా ధర పలుకుతుంది. ఆ సమయంలో మార్కెట్‌కు తరలించాలంటే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో టమాట సాగు ఆరంభం కావాలి. సాధారణంగా ఎండలకు భయపడి ఎవరూ ఆ మూడు నెలల్లో సాగు చేయరు. కానీ ఆ రోజుల్లోనే సాగు చేయాలని రైతులకు చెబుతుంటాం. అయితే ఆ సమయంలో మొక్కలకు చలువనిచ్చే ఏర్పాట్లు చేయాలి. దాంతో మొక్క నిలబడి ఎదుగుతుంది. మంచి దిగుబడినిస్తుంది.

మేము మా వ్యవసాయ క్షేత్రమైన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలో మొక్కలు నాటి మొక్క చుట్టూ మట్టిని కాస్త ఎత్తుగా (రేజర్‌బెడ్స్) పోసుకున్నాం. ఆ తర్వాత మొక్కమొక్కకూ నీరందేలా డ్రిప్ పైపులను ఏర్పాటు చేసుకుని, మొక్క మొదళ్లలో కలుపు పెరగకుండా ప్లాస్టిక్ కవర్ (మల్చింగ్‌షీట్)ను వేసుకున్నాం. ఆపై మొక్క నిటారుగా నిలబడేలా ఊతకర్రలను (స్టేకింగ్) ఏర్పాటు చేశాం.

మొక్కలకు ఎండ తగలకుండా షేడ్‌నెట్ లేదా పాతచీరల ద్వారా ఎగుడుదిగుడుగా పందిళ్లు వేశాం. ఒక వరుస ఎనిమిది అడుగుల ఎత్తుతో ఉంటే, మరో వరుస పందిరి పదమూడు అడుగుల ఎత్తుతో ఉంటుంది. దీని వల్ల ఎండ నుండి రక్షణ ఉండడమే కాకుండా మొక్కకు గాలి బాగా అందుతుంది. తద్వారా వేళ్లు భూమిలో బలంగా పాతుకుంటాయి. మొక్క రేజర్ బెడ్‌లో డ్రిప్‌లైన్



ద్వారా మల్చింగ్ షీట్ ఉంటుంది కాబట్టి భారీ వర్షాలు కురిసినా నీళ్లు నిలబడవు. డ్రైనింగ్ సిస్టమ్ మాదిరే నీళ్లు వెళ్లిపోతాయి. దీని వల్ల మొక్క పాడవదు. ఈ ప్రయోగాన్ని ఇప్పటి వరకు వందలాది మంది రైతులకు వివరించాం.

## మొక్కలకు కొత్త జవసత్వమివ్వాలె

మామూలుగా ఎండాకాలంలో మనిషి మండుటెండలో బయటికి వెళ్లివస్తే స్నానం చేయడం అత్యవసరం. అలాగే ఎప్పుడూ ఎండలో ఉండే మొక్కకు కూడా నీటిని పిచికారి చేయాల్సి ఉంటుంది. మొక్కను రిఫ్రెష్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని భావించి సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్యలో వాటికి నీటిని స్ప్రే చేయడం మొదలుపెట్టినం. లీటర్ నీళ్లలో మూడు గ్రాముల ఉప్పు, ఐదు గ్రాముల చక్కెర కలిపి పిచికారీ చేయడం వల్ల తెల్లారేసరికి మొక్క యధాతథ స్థితికి వస్తుంది. అదేవిధంగా ఐదు లీటర్ల పులిసిన పెరుగును 200 నీటిలో కలిపి పిచికారీ చేసినా మొక్కకు కొత్త జవసత్వం వస్తుంది. మాకు ఈ ఆలోచన రావడానికి కారణం పెద్ద మనుషులే. పౌర్ణమి రోజున నీళ్లలో ఉప్పు వేసి ఆ నీళ్లలో కాళ్లు పెట్టుకుని కూర్చుంటే టాక్సిన్స్ వెళ్లిపోయి ఎనర్జీ వస్తుందని చెప్పేవారు. అదే సూత్రాన్ని ఇక్కడ అమలు చేసినం. మంచి ఫలితం రావడంతో రైతులందరికీ ఇదే చెబుతున్నం.

## ప్రతి వారం ఒక పంట చేతికి రావాలి

రైతు చేతిలో సరిపడా డబ్బు ఉంటేనే వ్యవసాయానికి ఏ కష్టమూ లేకుండా సాగుతుంది. అందుకే తాము సాగుచేసే ప్రతి పంటపైనా రైతుకు అవగాహన ఉండాలి. ఏడాదిలో ప్రతి వారం ఒక పంట చేతికొచ్చేలా రైతు ప్రణాళిక రూపొందించుకోవాలి. చాలామంది దీర్ఘకాలిక పంటలపై మక్కువ చూపుతారు. తీరా పంట చేతికి రావాల్సిన సమయంలో వాతావరణ మార్పులతో పంట నష్టం జరుగుతుంది. వేసవిలో మామిడి దిగుబడి రావాలి. ఉగాది సమయంలో పూత బాగా వస్తుంది. కానీ కొద్దిరోజులకే అధిక వర్షాల వల్ల పూత రాలిపోతుంది. అందుకే ఇలాంటి మొక్కలపై ఎక్కువగా ఆధారపడకుండా వ్యవసాయ క్షేత్రాల్లో గట్టుపై కానీ, అక్కడక్కడా కానీ శ్రీగంధం, టేకు, సర్వి, వెదురు వంటి





మొక్కలను నాటడం వల్ల పది పదిహేను సంవత్సరాల్లో పెద్దమొత్తంలో డబ్బు వస్తుంది. వీలైన చోట గట్ల మీద పండ్ల మొక్కలను కూడా నాటాలి. మామిడి, జామ, సపోట, దానిమ్మ, ఉసిరి, రేగు, సీతాఫలం వంటివి నాటుకుంటే ఏ సీజన్ పండు ఆ సీజన్‌లో మనకు అందుబాటులో ఉండడమే కాకుండా ఎంతోకొంత ఆదాయం తప్పనిసరిగా వస్తుంది. అందుకే వ్యవసాయ క్షేత్రానికి నలువైపులా వీటిని నాటుకోవాలి. ఈ చెట్ల వల్ల మరో లాభం కూడా ఉంటుంది. ఒకటి ఫెన్సింగ్ మాదిరి పనిచేస్తుంది. రెండోది అధిక ఉష్ణోగ్రతల నుంచి పంటను రక్షిస్తుంది.

దీర్ఘకాలిక పంటలయిన మామిడి, జామ తదితర తోటల్లో సీజన్‌కు అనుగుణంగా తీగజాతి పంటలు సాగుచేయవచ్చు. దసరా, దీపావళి, బోనాల పండుగల వేళ గుమ్మడికాయలకు మంచి డిమాండ్ ఉంటుంది. ప్రతి మామిడి చెట్టుకు నాలుగైదు తీగలు పారించుకుంటే అంతరపంటగా ఉంటుంది. మంచి ఆదాయం కూడా వస్తుంది. ఇలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా గమనించుకుంటూ ప్రణాళిక ప్రకారం సాగు చేస్తే రెండుమూడెకరాలున్న ప్రతి రైతు కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువే సంపాదించగలడు.

## ప్లాంట్‌బాక్స్‌తో పండ్ల తోటలకు మేలు

ఏళ్ల తరబడి సాగే తోటల పెంపకంలో చాలా మంది నష్టపోయిన సంగతి మనం విన్నాం, చూశాం కూడా. దీనికి కారణమేంటంటే ఆ చెట్లకు సరైన సమయంలో సరైన పోషకాలు అందించకపోవడమే. ఒక మొక్క పెడుతున్నామంటే దీన్నుంచి ఎంత సంపాదించాలో ముందే ఒక ప్రణాళికతో కూడిన అవగాహనకు రావాలి. దానిమ్మ, మామిడి, నిమ్మ.. ఇలా ఏ తోట పెట్టినా సరే.. చాలా మంది తోట పెట్టినవాళ్లు హైదరాబాద్‌లో ఉంటారు. చెట్టుకు ఏం పురుగు వచ్చిందో వాళ్లకు తెలియదు, అర్థం కాదు. అర్థం చేసుకునేలోపల పూత రాలిపోతుంది. ఈసారి కాలం అనుకూలించలేదని నిట్టూర్చి వదిలేస్తారు. నిజానికి పంచభూతాలను సద్వినియోగం చేసుకుంటే రైతు తప్పకుండా విజయం సాధిస్తాడు. అయితే మన సంకల్పం బలంగా ఉండాలి.

బత్తాయి సాగుకు నల్లగొండ జిల్లా ఫేమస్. బత్తాయి రైతులు బోలెడు మంది నష్టపోయి ఆఖరుకు ఆ

చెట్లనే నరికేశారు. సరైన పోషకాలు లేక పూత రాలిపోవడం, దాన్ని కాపాడుకోవడానికి బిందెలతో నీళ్ల పోయడం.. ఈ అవస్థలన్నీ చూసి నేను చాలాసార్లు చలించిపోయాను. ఈ పరిస్థితిని నివారించేందుకు మేం ప్లాంట్‌బాక్స్‌ను పరిచయం చేశాం. గ్రీన్‌బాక్స్ - గ్రీన్‌నౌ అనే కంపెనీ ద్వారా ఈ బాక్సులను తయారు చేయించాం. ఒక్కో బాక్సు ధర సుమారుగా రూ.200 వరకు ఉంటుంది. రౌండ్, ఆఫ్ కట్ అని మోడళ్లున్నాయి. మొక్కల మొదళ్లలో ఈ బాక్సులను ఉంచాలి. దీని వల్ల మొక్కలకు రోజూ నీళ్ల పోయడం తప్పుతుంది. అదెలాగంటే.. ఒక్కో బాక్స్ పది లీటర్ల నుంచి ఇరవై లీటర్ల సామర్థ్యంతో ఉంటుంది. ఈ బాక్స్‌కు కిందిభాగంలో చిన్న రంధ్రం ఉంటుంది. దాంట్లో ఒక కాటన్ వత్తి లాంటిది పెడితే మొక్కకు నిరంతరం తేమను అందిస్తుంది. ఇరవైలీటర్ల బాక్స్ ద్వారా నీళ్ల పెడితే నెలరోజుల వరకూ మళ్లీ నీరందించాల్సిన అవసరముండదు. చెట్టు స్థాయిని బట్టి అవసరమైతే రెండు బాక్స్‌లు కూడా పెట్టుకోవచ్చు. ఆ నీటిలోనే కరిగే ఎరువులను కూడా వేయొచ్చు. దీంతో చెట్టు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటుంది. దీన్ని మొదట మేం ప్రయోగించి సఫలమయ్యాం. యూనివర్సిటీ ఆఫ్ చెన్నై, బెంగళూరు ఐఎఫ్‌సీటీ వాళ్లు ఆమోదించాక దీన్ని విస్తృతంగా మార్కెట్‌లోకి తీసుకువస్తాం. (మేం రూపొందించిన గ్రీన్‌నౌ బాక్సుల గురించి యూట్యూబ్‌లో చూడొచ్చు). ఈ విధానం వల్ల మరో ఉపయోగం ఏంటంటే.. రోజూ నీళ్ల పోసి పెంచిన మొక్క కన్నా రాళ్ల రప్పల్లో పెరిగిన మొక్క చాలా బలంగా ఉంటుంది. మొక్కకు అవసరమైన తేమను తనంతట తానుగా స్వీకరిస్తుంది కాబట్టి దాని వేళ్ల బలపడతాయి. దీంతో మొక్క ఎక్కువ కాలం మనగలుగుతుంది. గ్రీన్‌బాక్సుల ద్వారా నీటిని అందుకునే చెట్టు కూడా అలాగే తేమను సంగ్రహించి నిలబడుతుంది. దానికి రెసిస్టెన్స్ పవర్ ఎక్కువ.

## డిమాండ్ ఉన్నపుడే అమ్మేలా ప్రణాళికలుండాలి

ఇప్పుడు రైతులందరూ కనీస మద్దతు ధర కావాలని అడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర యిస్తుంది కానీ,



పంట ఇలాగే ఉండాలంటూ అధికారులు నిబంధనలు పెడతారు. దీన్ని ఆసరాగా తీసుకుని దళారులు మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేస్తారు. ఎప్పుడూ రైతే అంతిమంగా నష్టపోతున్నాడు. మద్దతు ధర అనే విధానం పోయి కనీస అమ్మకం ధరను రైతులే నిర్ణయించే రోజు వస్తే తాను పండించిన పంటను ఎక్కడ, ఎప్పుడు, ఏ మార్కెట్‌లో, ఎంత ధరకు అమ్మితే గిట్టుబాటవుతుందో నిర్ణయించుకోగలుగుతారు. మంచి ధర లేనపుడు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుకుని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్నపుడు ఆ పంటను అమ్ముకోవాలి. అప్పుడే రైతుకు లాభం, మేలు కూడా.

## కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ ఉంచడం మేలు

ఇటీవలి కాలంలో కోల్డ్‌స్టోరేజీలు కూడా చాలానే అందుబాటులో ఉన్నాయి. క్యారెట్ కిలో రూ.25 ఉన్నపుడు కోల్డ్ స్టోరేజీల్లో దాచుకుని, కిలో రూ.60 నుంచి రూ. 80 ధర ఉన్నపుడు అమ్మితే లాభం ఉంటుంది. దీనిలో కోల్డ్ స్టోరేజీ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్, మెయింటెనెన్స్ 15 రూపాయలు పోయినా రూ.20 నుంచి రూ.40 వరకు

అదనపు లాభం వస్తుంది. ఇలా డిమాండ్‌ను బట్టి నడుచుకుంటే ఏ రైతు కూడా నష్టపోడనేది నా అనుభవం చెప్పిన సత్యం. మరి ఏయే పంటలను కోల్డ్‌స్టోరేజీలో నిల్వ చేయొచ్చని చాలా మంది రైతులు అడుగుతుంటారు. కోల్డ్‌స్టోరేజీకి వెళ్లకుండానే కొన్ని పంటలను నలభై నుంచి నలభై ఐదు రోజుల పాటు నిల్వ చేయొచ్చు.

## పిడకల బూడిదలో నెలరోజులు నిల్వ

అదెలాగంటే.. టమాటను పండుగా మారకముందే మొక్క నుంచి వేరు చేసి, ఆవుపేడతో తయారు చేసిన పిడకల బూడిదలో నిల్వచేస్తే నెలరోజుల వరకు పాడవకుండా ఉంటుంది. సాధారణంగా టమాట కిలో రూ.2 నుంచి రూ.5 లోపల ఉన్నపుడు రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు చేనులోనే వదిలేస్తారు. ఇంకొందరు కొనేవారు లేరని మార్కెట్‌లో పారబోస్తారు. కానీ మార్కెట్ పరిస్థితిని గమనించి ఇలా నాటు ఆవు పిడకల బూడిదలో నిల్వఉంచి, నెలరోజుల్లో తీసి అమ్ముకోవచ్చు. ఇంకా ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే అప్పుడు కోల్డ్‌స్టోరేజీలకు తరలించవచ్చు.

## నెరవేరని క్రాప్ కాలనీల లక్ష్యం

క్రాప్‌కాలనీల ఏర్పాటు అత్యావశ్యకం. ఏ మండలంలో ఏ పంటకు ఎప్పుడు ఎంత డిమాండ్ ఉంటుందో తెలుసుకుని అందుకనుగుణంగా సాగు చేస్తే రైతులకు దండిగా లాభాలొస్తాయి. మండలాల వారీగా ఎక్కడివారక్కడ రైతువేదికల్లో సమావేశమై చర్చించుకుని, సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గారు సూచించినట్లు క్రాప్ కాలనీలను ఏర్పాటు చేసుకుంటే ప్రతి రైతు తన పండించిన పంటను దర్జాగా అమ్ముకోగలడు. క్రాప్‌కాలనీల ఉద్దేశ్యం ఏంటంటే.. ఒక ప్రాంతాన్ని తీసుకుని అక్కడి జనాభా, పండే పంట, దాని వినియోగం, అవసరం.. ఇవన్నీ లెక్కలేస్తారు. దాన్ని బట్టి దేనికి ఎక్కువ డిమాండ్, ఎంత డిమాండ్ ఉన్నదో తెలుస్తుంది. ఒక్క హైదరాబాద్‌నే తీసుకుంటే సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఎర్రగడ్డ తదితర మార్కెట్లలో ఏ నెలలో, ఏ రోజు, ఏయే కూరగాయలు ఎంత మొత్తంలో అమ్ముడుపోతాయో లెక్కలు తీసుకోవచ్చు. ఎస్టేట్ ఆఫీసర్‌ను అడిగితే ఓ పదిశాతం అటుఇటుగా చెబుతాడు. ఆ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా మార్కెట్‌కు తీసుకెళితే మంచి ఆదాయం తప్పనిసరి.

కేరళలో అక్కడి ప్రభుత్వం కూరగాయలకు ఓ ధర నిర్ణయిస్తుంది. రైతుకు అంతకన్నా ఒక్క రూపాయి కూడా తక్కువ రావొద్దు. అలాంటి విధానం ఇక్కడ లేదు. క్రాప్ కాలనీల ఏర్పాటు జరిగితే కొంత మేలు జరిగేది. కాకపోతే కరోనా రావడంతో దానికి బ్రేక్ పడింది. క్రాప్ కాలనీల వల్ల ఉపయోగం ఏంటంటే.. ఏ ప్రాంతంలో ఏ పంట పండిస్తే మంచి దిగుబడి ఉంటుందో అదే పండించాలి. ఏ మార్కెట్‌లో దానికి డిమాండ్ ఉంటుందో అక్కడే అమ్మాలి. అప్పుడే రైతుకు లాభం. ఆ విషయం చెప్పాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖది. ఏ రోజు ఏ మార్కెట్‌లో ఏ పంట దిగుబడి అవసరం ఉంటుందో అధికారులు సమాచారం అందిస్తే రైతులు తదనుగుణంగా పంపించి లాభం పొందుతారు. నీ ఇష్టం.. నువ్వే చేస్కో అంటూ రైతును మార్కెట్‌లో వదిలేయకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని, దాంతో పాటే మార్కెటింగ్ మెళకువలను నేర్పితే ఏ రైతు కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రాదు.

**రైతు స్వతహాగా ఒక ఇంజినీర్, సైంటిస్ట్ మాత్రమే కాదు.. పంచభూతాలతో యుద్ధం చేసే యోధుడు కూడా. స్వతహాగా పండించే రైతును అందరూ చిన్నచూపు చూస్తారు. కానీ వాళ్లకు అవగాహన, చైతన్యం కల్పిస్తే ఎకరానికి పదివేల రూపాయల చొప్పున పన్ను కట్టే స్థితికి తప్పకుండా ఎదుగుతాడు. అది తప్పకుండా జరిగి తీరుతుందని నా నమ్మకం.**

## రైతు బద్ధకించి వరి వైపు..

చాలా మంది ఈజీ మనీ, ఈజీ జాబ్‌లకు అలవాటు పడినట్టే రైతు కూడా కష్టం లేకుండా పంటలు పండించాలని భావిస్తున్నాడు. వాటిపైనే దృష్టి పెడుతున్నాడు. అలాంటి దానికి ఉదాహరణ వరి సాగు. ఇప్పుడు దుక్కి దున్నడానికి ట్రాక్టర్లు వచ్చినయ్. మిషన్లే నాట్లు వేస్తున్నయ్. మందులను పిచికారి చేసేందుకు డ్రోన్లు


tv SANDESH

వచ్చినయ్. కోతకు వచ్చినపుడు హార్వెస్టర్లు వచ్చి పంటను కోసి, ధాన్యాన్ని సంచుల్లో నింపి వెళతాయి. తర్వాత సంచులు కట్టి మార్కెట్లలో వేసి గవర్నమెంట్ మద్దతు ధర ఇవ్వలేదని, కొనడం లేదని అంటారు. కానీ ఈ ఆలోచనే పెట్టుకోవద్దు. ఏ పంట ఎక్కడ అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయనే అవగాహన రైతుకు ఉంటే, కాసింత కష్టపడితే లాభం దానంతటదే వస్తుందని గుర్తించాలి.

ఈరోజు రాష్ట్రంలో 30 నుంచి 35 శాతం కూరగాయలను బయటి రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. కోటీ ఇరవై ఐదు లక్షల మంది జనాభా ఉన్న హైదరాబాద్‌కు సరిపడా కూరగాయలను అందించే సామర్థ్యం మనకు లేదా? రెతులు ఈ దిశగా ఆలోచించాలి.

ఇక్కడ ఇంకో విషయం చెప్పాలి. కాలువల కింద, ప్రాజెక్టుల కింద వరి పండించవచ్చు. కానీ బోరుబావుల మీద ఆధారపడి వరి సాగు చేయడం తగదు. కచ్చితంగా వాళ్లు వాణిజ్యపంటలే వేయాలి. పూలు, పండ్లు, కూరగాయలు.. ఇలా ఏం సాగు చేసినా నీటి వినియోగం తగ్గడంతో పాటు మంచి లాభాలుంటాయి.

## ఆర్గానిక్ వ్యవసాయమే శ్రేయస్కరం

విచ్చలవిడిగా పెస్టిసైడ్స్ వాడే స్థితి నుంచి క్రమంగా బయటపడి సేంద్రియసాగు వైపు మళ్లాలి. హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో ఆర్గానిక్ సాగు చేసిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉన్నది. బయటి మార్కెట్‌లో చవకగా దొరుకుతున్నా.. ఆర్గానిక్ స్టోర్లలో కిలో రూ.70కి తగ్గడం లేదు. వాళ్లకు సప్లయ్ చేయగలిగితే మంచి ఆదాయం ఉంటుంది. అలాగే గేటెడ్ కమ్యూనిటీస్‌లో విక్రయించగలిగితే, వారికి ఆరోగ్యకరమైన పంటను అందిస్తున్నామని నమ్మకం కలిగిస్తే.. లాభాలకు కొదువ ఉండదు. ఈ పనిని రైతులే చేయాల్సిన పని లేదు. నిరుద్యోగ యువకులు కూడా చేయొచ్చు. అటు రైతుకు, ఇటు కాలనీలకు సంధానకర్తగా ఉంటే వారికి ఉద్యోగం కన్నా ఎక్కువ గిట్టుబాటు అవుతుంది. ప్రభుత్వ ఉద్యోగమే కావాలనే ఆలోచనను పక్కనపెడితే యువత వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేపడితే అంతకన్నా ఎక్కువే సంపాదించవచ్చు. ఉద్యోగం చేసేవాడు ఎన్నడూ కోటీశ్వరుడవ్వలేడు. కానీ వ్యాపారం చేస్తే తక్కువ కాలంలోనే కోటీశ్వరుడవ్వచ్చు.

## నా పంట చేలోనే అమ్మకం

నా పంటకు ఎన్నడూ గిరాకీ లేదని భయపడలేదు. ఇండస్ట్రియల్ ఏరియా దగ్గరగా ఉన్నందున.. దసరా, దీపావళి పండుగల సందర్భంలో బంతిపూలకు మంచి డిమాండ్ ఉంటుంది. నేనెప్పుడూ వాటిని మార్కెట్‌కు తీసుకెళ్లలేదు. ఆఖరుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు జరిగినా వాళ్లే తోటకు వచ్చి పూలను తీసుకెళతారు. నా తోటలో నాణ్యమైన బంతిపూలు దొరుకుతాయన్న నమ్మకం వాళ్లకు ఏర్పడింది. ఇంకో విషయం ఏంటంటే.. బంతిపూలను మార్కెట్‌కు తీసుకెళితే ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు భరించడమే కాకుండా ఏజెంట్లకు పది శాతం కమీషన్ ఇవ్వాలి. అదే పది శాతం ధర తగ్గించి అమ్మితే నేరుగా కొనుగోలుదారుకే లాభం ఉంటుంది. దాంతో వాళ్లే ఇక్కడికి వచ్చి తీసుకెళతారు. ఇక టమాట, ఇతర కూరగాయలూ అంతే.. మాకు దగ్గర్లోనే ఉన్న మై కిసాన్, మై కిసాన్ ఫ్రెష్, రిలయన్స్ లాంటి స్టోర్ వాళ్లు వచ్చి తీసుకెళతారు.

## ఆర్గానిక్‌పై శిక్షణ ఇస్తాం

మనం ఆర్గానిక్ అని పండిస్తున్నా.. కొన్ని స్టోర్స్‌వారు పరీక్షించాకే కొంటారు. రైతు కూడా నిజాయితీగా పండించాలి. ఎందుకంటే ఆ పంటను చిన్నపిల్లలు కూడా తింటారు. విషం పిచికారి చేసిన పంటను అమ్మితే మనం నేరుగా విషం కలిపి అమ్మినట్టే అవుతుంది. ఒక్కసారిగా ఆర్గానిక్ వైపు మళ్లడం అనేది కష్టం. క్రమంగా మారాలి. అందుకే పంట కోతకు రావడానికి 15 రోజుల ముందే విషతుల్యమైన మందులను వాడడం ఆపాలి. అప్పుడది సెమీ ఆర్గానిక్ అవుతుంది. వచ్చే సీజన్‌కు మందులకు బదులు ప్రత్యామ్నాయం వాడాలి. ఎటువంటి బ్యాక్టీరియా అవసరమో అదే వాడాలి. దీని మీద రైతులకు ప్రత్యేకంగా తరగతులు కూడా ఏర్పాటు చేసున్నాం. రెండుమూడు పంట కాలాల్లో పూర్తిగా ఆర్గానిక్ విధానానికి మళ్లడం ఎలాగో నేర్పిస్తున్నాం.

## రైతు కమిటీలు పనిచేస్తే లాభదాయకం

ఒక ప్రాంతంలోని రైతులందరూ ఒకే పంట వేసినపుడు ఒకేసారి దిగుబడి వస్తుంది. తద్వారా ఆ పంటకు డిమాండ్ తగ్గిపోవచ్చు. అందుకని అందరి దిగుబడి ఒకేసారి రాకుండా, దఫదఫాలుగా సాగు ప్రారంభించాలి. అంటే వందెకరాల్లో సాగు చేసే పంటని ఒకసారి పది ఎకరాలు, కొంత గ్యాప్ తర్వాత మరో పదెకరాలు.. ఇలా గ్యాప్ తీసుకుని సాగు ఆరంభించాలి. దీని వల్ల పంటను ఎక్కువ కాలం మార్కెట్‌కు తరలించే వీలుంటుంది. ఒకసారి ధర రాకున్నా తర్వాతి రోజుల్లో మంచి ధర రావొచ్చు.

ఒక మండలంలోని రైతులందరూ రైతు వేదికలను ఉపయోగించుకుని, వందెకరాలకు ఒక కమిటీ చొప్పున ఏర్పాటు చేసుకుని, పంటల నిర్ణయం చేసుకోవాలి. ఎవరు ఏ పంటను ఎంత పరిమాణంలో సాగు చేయాలో ఒక్క లెక్క వేసుకోవాలి. ఒక మండలంలో సాగు చేసే పంటలు ఆ మండలంలోని ప్రజలందరి అవసరాలు తీరేలా ఉండాలి. వారికి అవసరమైన ప్రతీ పంట ఆ మండలంలోనే సాగవ్వాలి. అదనపు దిగుబడిని పొరుగు ప్రాంతాల మార్కెట్లకు తీసుకెళ్లాలి. ఇలా ప్లాన్ చేసుకుంటే.. అధికారులను, శాస్త్రవేత్తలను సమన్వయం చేసుకుని ముందుకు సాగితే వ్యవసాయం తప్పనిసరి లాభసాటి అవుతుంది.

## మైండ్‌సెట్ మారితేనే పురోగతి

కొన్ని కుటుంబాలు ఎప్పుడూ నిండుకుండలా ఉంటాయి. ఇంకొన్ని కుటుంబాల్లో అందరూ కష్టపడుతున్నా ఎదుగూబొదుగూ ఉండదు. ప్రభుత్వాలు ఆర్థికంగా తోడ్పాటునందించినా, ఎంత ప్రోత్సహించినా లక్షలాది కుటుంబాల్లో వెలుగనేది కనిపించడం లేదు. మరి ఎక్కడ లోపమున్నది? పరిశీలిస్తే.. ఆలోచనా విధానంలోనే తేడా ఉన్నది. అభివృద్ధి దృక్పథంతో మనం పనిచేయాలి. నిబద్ధతతో చేయాలి. అవగాహనతో చేయాలి. వచ్చిన ప్రతీ అవకాశాన్ని నిర్మాణాత్మకంగా వినియోగించుకోవాలి. లేదంటే అవకాశాలను సృష్టించుకోవాలి. అలాంటి మనస్తత్వమున్న రైతులందరూ చాలా గొప్పగా ఎదిగారు. రైతులే కాదు అన్ని రంగాల వారూ ఎదిగారు.



## చివరగా చెప్పొచ్చేదేంటంటే..

పెట్టుబడి తగ్గిస్తే రైతు తనను తాను కాపాడుకుంటాడు. నిలదొక్కుకుంటాడు కూడా. వాలంతరీలో మేం అవగాహన తరగతులు నిర్వహించినపుడు... 20 ఏళ్ల అమ్మాయి మౌనిక వచ్చింది. ఆమె టమాట సాగు చేస్తే అందరూ ఆమెను హేళన చేశారు. నీతో ఏమవుతుందని నవ్వారు. ఆమె విజయం సాధించి అందరి నోళ్లు మూయించింది. వాలంతరీలో తన అనుభవాన్ని వివరించింది. రైతు అంటే 30, 40 ఏళ్ల ఉంటాయనే లెక్క కాకుండా యువతరం కూడా వ్యవసాయం వైపు మళ్లడం మంచి పరిణామం. రైతన్నకు ఆపన్నహస్తం అందించడం, వారికి, వినియోగదారులకు వారధులుగా వ్యవహరించడం, ఆరోగ్య తెలంగాణను నిర్మించడం మా **గుడ్‌మార్నింగ్ ఆర్గనైజేషన్** లక్ష్యం. మా లక్ష్యంలో మీరూ భాగస్వాములవుతారని ఆశిస్తున్నా..

మీ
**రఘునందన్ నేత**


S tv SANDESH

## అన్నీ విషతుల్యమే..

వ్యవసాయానికి మూలాధారం భూమి, నీరు. పూర్వీకులు ఎలాంటి రసాయనాలను వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేశారు. భూమిని విషపూరితం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కానీ గత నలభై, యాభై సంవత్సరాలుగా రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను వినియోగించి పంటలు సాగుచేస్తున్నారు. దీని పర్యవసానంగా భూమి తన సహజశక్తిని కోల్పోయింది.

రసాయనిక ఎరువులు వాడిన తొలినాళ్లలో పంట దిగుబడి బాగానే వచ్చేది. క్రమేణా నేల సారం కోల్పోవడం, నేలలో ఉండే సూక్ష్మజీవులు, వానపాములు చనిపోవడంతో నేల మృతప్రాయంగా మారింది.

చీడపీడలు శక్తివంతంగా తయారై దిగుబడులు తగ్గిపోవడమే కాకుండా, పంటలు విషతుల్యం అవుతున్నాయి. మనుషులు రోగాల బారిన పడడానికి ఇదే కారణంగా మారుతున్నది. మరోవైపు రసాయనిక ఎరువుల వాడకానికి అయ్యే ఖర్చు కూడా ఏటేటా పెరిగిపోతూనే ఉంది.

పూర్వం సంప్రదాయ ఎరువులను రైతులే ఎవరికి వారే స్వయంగా తయారు చేసుకుని వాడేవారు. దీంతో పంట పండించడానికి అయ్యే ఖర్చు కూడా తక్కువగా ఉండేది. ఒకవేళ ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బతిన్నా నష్టం కూడా తక్కువగానే ఉండేది. ఇప్పుడు రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పెట్టుబడి గణనీయంగా పెట్టాల్సి వస్తున్నది. మళ్లీ క్రమంగా ప్రకృతి సేద్యం వైపు మళ్లితే అధిక నికర లాభం వస్తుంది

మనకు పశ్చిమ దేశాలు నేర్పిన రసాయనిక అంతర్జాతీయ మార్కెట్‌లో మన పండ్లు, పంటలు తిరస్కారానికి గురవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నిత్యం 68వేల మంది రైతులు, రైతుకూలీలు ఈ మందుల ప్రభావానికి లోనవుతున్నారు. మన దేశంలో 5శాతం విస్తీర్ణంలో పండించే కూరగాయలకు 14శాతం క్రిమిసంహారక మందులను వాడుతున్నారు. పురుగు మందులు ఒక్కశాతం మాత్రమే పురుగుల మీద పడుతున్నాయి. 99 శాతం ప్రకృతిలో కలిసి, కాలుష్యానికి కారకాలవుతున్నాయి. దీని వల్ల జనాభాలో సగం మంది రోగాల బారిన పడుతున్నారని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.



ఎరువుల వినియోగంతో పంటలపై వేసిన పురుగుమందుల అవశేషాలు రక్తం, కాలేయంలో చేరి క్యాన్సర్, చర్మవ్యాధులు, జీర్ణకోశవ్యాధులు, నపుంసకత్వము, స్త్రీలలో గర్భవిచ్ఛిత్తి, అలర్జీ, అంధత్వము, రక్తహీనత, శరీర బలహీనత, మానసిక వ్యాధులు, త్వరగా వృద్ధాప్యం వంటి రోగాలు వస్తున్నాయి. సైంటిస్టులు, జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్టు కూడా దీనిని ధ్రువీకరించింది. 1980కి ముందు పత్తిని ఆశించే సెనగపచ్చ పురుగు చాలా తక్కువ నష్టం కలిగించేది. రసాయన ఎరువుల పుణ్యమా అని.. నేడు అది మరింత శక్తివంతంగా మారింది. రసాయనిక ఎరువులతో


tv SANDESH

పంటలకు మేలు చేసే అనేక కీటకాలు నాశనం అవుతున్నాయి. పశుపక్ష్యాదుల మనుగడకూ ముప్పు వాటిల్లుతున్నది. పలు దేశాలు ఈ పరిణామాన్ని గుర్తించి ఎన్నో ఏళ్ల క్రితమే రసాయనిక ఎరువుల వాడకాన్ని నిషేధించాయి. ప్రపంచ పర్యావరణానికి హాని కలిగిస్తున్న విషపూరిత రసాయనాలను నిషేధించాలంటూ 2001 డిసెంబరులో స్టాక్‌హోం సమావేశంలో చేసుకున్న ఒప్పందం మీద 127 దేశాలు సంతకం చేశాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ ప్రకారం భారతీయుల శరీరాల్లో డీడీటీ అవశేషాలు ఉన్నట్లు తేలింది. సాధారణంగా డీడీటీ 0.02శాతం ఉంటేనే అది



విషతుల్యమైనట్టు లెక్క. కానీ దురదృష్టవశాత్తు మనదేశంలోని ఆహార పానీయాల్లో అది 5.6గా శాతంగా ఉన్నదంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారుతున్నదో అర్థం చేసుకోవచ్చు.

## పురుగు మందులతో గణనీయంగా మరణాలు

అంతర్జాతీయ అభివృద్ధి పరిశోధన సంస్థ (ఐడీఆర్ఐ) అంచనాల ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పురుగుమందుల కారణంగా ఏటా పదివేల మందికి పైగా మరణిస్తున్నారు. నాలుగు నుంచి ఐదు లక్షల మంది రోగాల బారిన పడుతున్నారు.

జపాన్‌కు చెందిన నోబెల్ బహుమతి విజేత, వ్యవసాయ శాస్త్రవేత్త, 'ఏకతిన్యాక్రాంతి' గ్రంథ రచయిత మసానోబలాపోకా.. అధికోత్పత్తి విత్తనాలు ఆటంబాంబు కంటే ప్రమాదకరమైనవని చెప్పారు. అందుకే ఇండోనేషియా తమ దేశంలోని క్రిమిసంహారక ఫ్యాక్టరీలన్నింటిని మూసివేయించింది.

## రసాయనాలతో నీటి వినియోగం అధికం

కెమికల్స్ వాడకం వల్ల మరో నష్టమేమిటంటే.. నీటి వినియోగం కూడా పెరుగుతుంది. భూమి సారాన్ని కోల్పోవడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకదు. పైగా వాతావరణం కలుషితమవుతుంది. ప్రకృతిలో జీవరాశులన్నీ ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటాయి. జంతువులు, పక్షులు ఎన్నడూ ప్రకృతికి హాని చేయవు. ప్రకృతి గురించి బాగా తెలిసిన మనిషే.. ప్రకృతిని చెరబట్టినట్టు ప్రవర్తిస్తుండడం విడ్డూరంగా ఉన్నది. మనిషి తన విలాసాల కోసం ప్రకృతి సమతుల్యాన్ని నాశనం చేస్తూ రాబోవు తరాలకు భవిష్యత్తే లేకుండా చేయడం దిగ్భ్రాంతి కలిగించే అంశం.

## పాడి పట్ల విముఖత


పూర్వం పశువులు లేనిదే వ్యవసాయం చేసేవారు కాదు. ప్రతీ కుటుంబం పశువులను కాసేది. ప్రస్తుతం పశువులను కాసేవారు తగ్గిపోయారు. పశువులను మేపేందుకు భూములు కరువయ్యాయి. కొండలు, గుట్టలు, చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. యంత్రాలపై మొగ్గుచూపడంతో పశువుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతున్నది.


## మారిన అలవాట్లతో అనారోగ్యం

ఒకప్పుడు మనిషి జీవనవిధానం మొత్తం ప్రకృతితోనే ముడిపడి ఉండేది. ఉదయం లేచిన తర్వాత వేపపుల్ల, బొగ్గు పొడితోనే పళ్లు తోముకునేవారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవి. నేడు విషతుల్యమైన టూత్‌పేస్టులతో ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. నాడు పాలు, రాగిసంకటి, పెరుగు, మజ్జిగ, జొన్నరొట్టె, సజ్జరొట్టె వంటి తృణధాన్యాల ఆహార పదార్థాలను తిని బలంగా ఉండేవారు. ఆహారాన్ని రాగి, ఇత్తడి, మట్టిపాత్రల్లోనే వండేవారు. నేడు కాఫీ, టీ తాగడంతో పాటు పోషకాలు లేని బియ్యంతో వండిన అన్నం తిని శక్తిహీనంగా మారుతున్నారు. అల్యూమినియం పాత్రలను, ఫ్రిజ్‌లను వాడుతూ అనారోగ్యానికి గురవుతున్నారు.

## ప్రకృతిపై అవగాహనతోనే సాగు ఉత్తమం

సహజ వనరులతో వ్యవసాయం చేయాలంటే రైతు ముందుగా ప్రకృతి గురించి తెలుసుకోవాలి. భూమిలో సూక్ష్మజీవుల ఉత్పత్తి, భూసారం కాపాడడంతో పాటు, మేలు చేసే పురుగులు, పక్షుల గురించి తెలుసుకోవాలి. మట్టి గురించి, మట్టి ధర్మాల గురించి తెలుసుకోవాలి. మట్టిలో అనేక పోషకాలుంటాయి. మట్టి, భూమిపై హ్యూమస్ పొరగా ఏర్పడి అధికశక్తిని కలిగివుంటుంది. దీనిని రక్షించుకుంటే పంట దిగుబడి పెరుగుతుంది. చాలామంది వ్యర్థాలను కాల్చడంతో ఈ పొర దెబ్బతింటుంది. భూమిలో ఉంటూ పంటకు మేలు చేసే




కోట్లాది సూక్ష్మజీవులు నశిస్తాయి. మంచి దిగుబడులు పొందాలంటే భూమిని సారవంతంగా ఉంచేందుకు ప్రతీ రైతు కృషి చేయాలి. అంటే... భూమిలో మౌలిక పోషక పదార్థాలు, నత్రజని, భాస్వరం, పొటాషియం ఉండేలా చూసుకోవాలి. సేంద్రియ ఎరువులతోనే ఇది సాధ్యపడుతుంది. భూమిలో హ్యూమస్ తగ్గకుండా ఏటా సేంద్రియ, ప్రకృతి సహజ ఎరువులను భూమికి అందించాలి. మల్చింగ్, పచ్చిరొట్ట, పెంట ఎరువును వేసి నేలను సారవంతంగా ఉంచాలి. మల్చింగ్ విధానంతో కలుపు మొక్కలు పెరగవు. పైగా పంటకు మేలు చేసే సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది.

భూమిని సారవంతంగా ఉంచేందుకు ముఖ్యమైనది ఎరువు. వివిధ రకాల సేంద్రియ వ్యర్థ పదార్థాలు తడి లేదా పొడి పేడ, గడ్డి, మట్టి వాటిని కలిపి పొలంలో కుళ్లించాలి. ఈ ఎరువులు సహజంగా లభిస్తాయి, పైగా ఖర్చు కూడా తక్కువే. కొద్దిగా శ్రమ మాత్రం ఉంటుంది. ఇలా చేసిన తర్వాత పంటవేస్తే రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

## గట్ల వెంబడి చెట్లతో ఉపయోగం


S tv SANDESH

అలాగే పొలం గట్ల వెంబడి చెట్లను పెంచడం రైతుకు ఎంతో ఉపయోగకరం. గట్ల మీద ఉన్న చెట్లు నేల కోతకు గురవకుండా కాపాడుతాయి. బలమైన గాలుల నుంచి పంటలను రక్షిస్తాయి. ఆ చెట్ల నుంచి సేంద్రియ ఎరువులకు కావల్సిన ముడిసరుకులను సమకూర్చుకోవచ్చు. పండ్లవంటి చెట్లతో అదనపు ఆదాయం కూడా వస్తుంది.

## పంట మార్పిడి వల్లే భూసారం

భూమిలో ఎప్పుడూ ఒకే రకమైన పంటను కాకుండా



పంటమార్పిడి చేస్తే భూమి సారవంతం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు. ఒకే రకమైన పంట వేస్తే చీడపీడల దాడి ఎక్కువగా ఉంటుంది. భూమి శక్తిని కోల్పోతుంది. హైబ్రిడ్ విత్తనాలతో అధిక లాభాలు వస్తాయన్న దురాశతో రైతులు వాటి వినియోగానికి ఎక్కుగా మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల వైవిధ్యత, దాంతో పాటే జన్యువులు తగ్గి మానవ జీవితంలో మార్పులపై ప్రభావం చూపుతుంది. ఈ విత్తనాలు పలు ఉష్ణోగ్రతల్లో తయారవుతాయి కాబట్టి వాతావరణానికి అనుకూలంగా ఉండవు. అవి కూడా సరైన సమయంలో దొరకకపోతే సంవత్సరం పాటు రైతు నష్టపోతాడు. దీనికి పరిష్కారంగా రైతులే స్వతహాగా విత్తనాలను తయారు చేసుకోవాలి. లేదా తమ ప్రాంతంలోనే తయారయిన విత్తనాలు వాడాలి. కేవలం వరి మీదనే ఆధారపడకుండా తినే తిండిగింజలు, నూనెగింజలు, కుంకుడుకాయలు, పూలు, పండ్లు, కూరగాయలను సాగుచేయాలి. భూమి నుంచి అధిక పోషకాలు తీసుకునే రకాలు, తక్కువ పోషకాలు తీసుకునే రకాలుగా మిశ్రమ పంటలను సాగు చేయాలి. ఇలా చేస్తే సూక్ష్మపోషక పదార్థాల లోపం, పురుగుల సమస్య నుంచి బయటపడొచ్చు.

## గుడ్‌మార్నింగ్‌తో పర్యావరణ పరిరక్షణ వైపు

వ్యవసాయం, పర్యావరణం.. ఇవి రెండూ బాగుంటేనే మనిషి బాగుంటాడు. అందుకే ఆహారం, ఆరోగ్యం, ఆనందమయ జీవితం.. అనే లక్ష్యాలతో 2010లోనే మేమొక ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసినం. దాని పేరు గుడ్‌మార్నింగ్ ఆర్గనైజేషన్.

చెత్త విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడం, విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ మూత్రం పోయకుండా టాయిలెట్స్‌ను వినియోగించుకునేలా చేయడం. మా సంస్థ హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో ఏర్పాటయింది. రోడ్ల మీద ఉన్న చెత్తకుండీలలో కాకుండా ఇష్టారీతిగా వాటిని చుట్టుపక్కల పడేయడం, వాటిని పశువులు తినడం చూసి చలించిపోయాం. అందుకే ఈ ప్రాంతంలో ఉన్న 57 డస్ట్‌బిన్ సెంటర్లను ఎత్తేశాం. మున్సిపల్ కమిషనర్, ఏసీపీ, డీసీపీ, డాక్టర్లు, కుల సంఘాలు, వీడియో, ఫొటోగ్రాఫర్ల సహాయంతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాం. చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటి ముందుకే చెత్తరిక్షాలు వచ్చేలా ఏర్పాటు చేసినం. తడి, పొడి చెత్తకు వేర్వేరుగా డస్ట్‌బిన్లను ఇచ్చి.. తడిచెత్తను ఆర్గానిక్ పంటలకు

వాడుకునేలా చేస్తూ, పొడిచెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కోసం పరిశ్రమలకు ఇచ్చాం. ఎవరూ రోడ్లపై చెత్త వేయకుండా కెమెరాలను అక్కడ పెట్టించి, ఎవరైనా చెత్త వేస్తే వారి ఇంటికి కరెంట్, వాటర్, డ్రైనేజీ కనెక్షన్ కట్ చేస్తామని చెప్పినం. చెత్తను కచ్చితంగా చెత్తరిక్షాలోనే వేయాలని సూచించినం. అలా వీధులు శుభ్రం అవడమే కాకుండా చెత్తను సేకరించే వారికి ఉపాధి దొరికింది. అలాగే.. వీధుల్లో మూత్రం కంపును నివారించడానికి గుర్తించిన ప్రాంతాల్లో టూవీలర్లను ఏర్పాటు చేసినం. ఎవరైనా అక్కడికి మూత్ర విసర్జన చేసేందుకు వస్తే టూవీలర్లపై వారిని దూరంగా ఉన్న టాయిలెట్లకు



తీసుకెళ్లి... దుర్గంధాన్ని నివారించినం. జగద్గిరిగుట్ట నుంచి షాపూర్‌నగర్ వెళ్లేదారిలో హెచ్ఎంటీకి సంబంధించిన స్థలంలో కోళ్ల వ్యర్థాలను వేసేవారు. టాటా ఏస్ లాంటి వాహనాలతో ఆ వ్యర్థాలను సేకరించి పెడిగ్రీ వంటి కుక్కల ఆహారం తయారు చేసే కంపెనీలకు సప్లయ్ చేసినం. దీంతో అటు ప్రజలకు ఆరోగ్యం, ఇటు తీసుకెళ్లే వారికి ఉపాధి... రెండువైపులా మేలు కలిగేలా చేసినం.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తింటూ ఆరోగ్యకర జీవితాన్ని అనుభవిస్తూ ఆనందంగా బతకాలి. దీనికి మొదటిమెట్టు ఎలాంటి రసాయనాలు లేని ప్రకృతి సేద్యం.

మన గుడ్‌మార్నింగ్ ఆర్గనైజేషన్ ద్వారా అందరికీ ఇదే విషయాన్ని చెబుతున్నాం. రైతన్నలకు ఆపన్న హస్తం అందించడం మా లక్ష్యాల్లో ముఖ్యమైనది. నిత్యం పంచభూతాలతో పోరాడుతూనే ప్రతి ఒక్కరికీ పట్టెడన్నం పెడుతూనే... ఆపన్నహస్తం కోసం ఎదురుచూసే వ్యక్తి అన్నదాత.. రైతు జీవితంలో మాత్రం గుణాత్మక మార్పు సాధ్యం కావడం లేదు. పైగా రోజురోజుకూ దిగజారిపోతున్నది. అందుకే రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. వినియోగదారులకు, రైతులకు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు చేర్చే ప్రక్రియను ప్రారంభించాం. రైతు క్షేత్రాలను సందర్శిస్తూ అవసరమైనపుడు సలహాలు, సూచనలిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ఇతోధిక కృషి చేస్తున్నది మా గుడ్‌మార్నింగ్ ఆర్గనైజేషన్.

# ప్రకృతి సహజ ఎరువుల తయారీ

===============

## గోమయం

నిజానికి భూమాతకు తల్లి గోమాతయేనని చెప్పవచ్చు. అనాదిగా ఆవుపేడ, ఆవు మూత్రంతో భూమి



సస్యశ్యామలంగా ఉండేది. ప్రస్తుతం రసాయనిక ఎరువుల ను వాడి భూమిని బంజరు భూములుగా మార్చుతున్నాము. రసాయనాలతో భూమి తన సహజ గుణాన్ని కోల్పోతుంది. ఆవు నుంచి లభించే పంచగవ్యాలను ఉపయోగించి సాగు చేస్తే పంట అమృతతుల్యంగా ఉండడమే కాకుండా భూమి సారవంతంగా మారుతుంది.

ఆవుపేడలో రేడియోధార్మిక శక్తిని నివారించే శక్తి ఉంటుంది. ఆవుపేడను అలికిన ఇళ్లు, వాకిళ్ల రేడియో ధార్మిక శక్తిని నిరోధిస్తాయి. రోజూ ఆవుపేడను అలికిన చోట పాదరక్షలు లేకుండా సంచరించడం వల్ల పేడలో గల జీవశక్తి పాదాల ద్వారా దేహమంతటా వ్యాపించి ఆరోగ్యాన్ని, తేజస్సును పొందగలం. ధ్యాన సమయంలో ఆవుపేడతో తయారు చేసిన అగర్‌బత్తీని వెలిగించినట్లయితే మనసుకు ప్రశాంత అనుభూతి కలుగుతుంది. అంతేకాకుండా ఆ పొగ వలన ఇంటిలోనుంచి కాలుష్యం వెళ్లిపోతుంది. అగర్‌బత్తీ వెలిగించి ప్రాణాయామం చేసినట్లయితే శరీరంలో జీవశక్తిని పెంచి రోగకారక క్రిములను నిర్మూలిస్తుంది. తద్వారా ఆరోగ్యంగా ఉంటాము. ఆవుపేడతో తయారైన బయోగ్యాస్ అత్యంత శక్తి కలిగినట్లు పరిశోధలు వెల్లడించాయంటే ఆవుకున్న శక్తి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.

====================

## జీవామృతం (ఎకరాకు)

10 లీటర్ల నాటు ఆవుల గోమూత్రము, 10 కిలోల పేడ, 2 కిలోల పప్పుల పొడి(పెసర, కంది, శనగ, బబ్బెర్లు.. ఇలా ఏదైనా ఒక పప్పు), 2 కిలోల బెల్లం, పిడికెడు మట్టిని 200 లీటర్ల నీటిలో కలిపి 48 గంటలు ఉంచాలి. రోజుకు 3సార్లు సవ్యదిశ(కుడివైపు)లో కలియబెట్టాలి. 48గంటల

తర్వాత అది జీవామృతంగా మారుతుంది. దాన్ని ఏడు రోజుల తర్వాత భూమి మీద లేదా పైరుకు నీటి తడుల ద్వారా పట్టించాలి.

## ఘన జీవామృతం (ఎకరాకు)

తగినంత గోమూత్రం, 100కిలోల దేశీ ఆవుపేడ లేక ఎద్దు పేడ, 2 కిలోల పప్పుల పొడి, 2 కిలోల బెల్లం కలిపి చిన్నచిన్న ఉండలుగా తయారు చేసి నీడలో ఆరబెట్టాలి. ఆరిన తర్వాత వాటిని పగులగొట్టి గోనె సంచుల్లో నిల్వ



చేసుకోవాలి. పంటలు వేసినప్పుడు 20 నుంచి 100 కిలోల ఘన జీవామృతం పొడిని జల్లెడ పట్టిన పేడతో చేసిన 100కిలోల ఎరువును కలిపి భూమిలో చల్లాలి. ఆ తర్వాత విత్తుకోవాలి.

## బీజామృతం (100 కిలోల విత్తనాలకు)

నాటు ఆవుల పేడ 5 కిలోలు తీసుకుని 20 లీటర్ల నీటిలో మూటకట్టి వేలాడదీయాలి. 5 లీటర్ల గోమూత్రం, పిడికెడు మట్టి, 50 గ్రాముల సున్నం.. వీటిని అందులో కలిపి సవ్యదిశలో కలియబెట్టాలి. మరుసటి రోజు విత్తనాలు విత్తేముందు మరోసారి కలియబెట్టి విత్తనాలతో కలిపి విత్తాలి. దీని ద్వారా విత్తనశుద్ధి జరిగి, దాదాపు విత్తనాలన్నీ మొలకెత్తుతాయి.

## నీమాస్త్రము (చిన్న పురుగులు, రసము పీల్చు క్రిమికీటకాల నివారణకు)

200 లీటర్ల నీటిలో 2 కిలోల పేడ, 10లీటర్ల గోమూత్రం, 10 కిలోల వేప ఆకును నానబెట్టాలి. రోజుకు మూడుసార్లు సవ్యదిశలో తిప్పి 48 గంటల పాటు పులియబెట్టాలి. ఆ తర్వాత గుడ్డతో వడగట్టి పంటపై చల్లాలి. దీనిని 3 నుంచి 30 రోజుల వరకు వాడవచ్చు.

## బ్రహ్మాస్త్రం (గొంగళిపురుగులు, ఇతర పెద్ద పురుగుల నివారణకు)

3 కిలోల వేపాకు, 3 కిలోల కానుగ, సీతాఫలం, జిల్లేడు, కసింత, ఆముదము, ఉమ్మెత్త, జామ, దానిమ్మ ఆకుల్లో ఏవైనా ఐదు రకాల ఆకులను 2 కిలోల చొప్పున దంచిగాని, రుబ్బిగాని 10లీటర్ల గోమూత్రంలో ఉడకబెట్టాలి. తర్వాత నీటిలో 48 గంటలపాటు ఉంచి, వడగట్టాలి. ఇలా చేస్తే ఏడున్నర లీటర్ల బ్రహ్మాస్త్రం తయారవుతుంది. తక్కువయితే కొద్దిగా గోమూత్రాన్ని కలుపవచ్చు. 200లీటర్ల నీటిలో రెండున్నర లీటర్ల కషాయాన్ని కలిపి వాడవచ్చు. దీన్ని ఆరు నెలల లోపు మాత్రమే వాడాలి.

## అగ్ని అస్త్రము (కాయ తొలుచు పురుగుల నివారణకు)

ఎండిన పొగాకు, పచ్చిమిర్చి, వెల్లుల్లి.. ఒక్కొక్కటి అరకిలో చొప్పున తీసుకుని, దాంతో పాటు 5 కిలోల దంచిన వేపాకును 10లీటర్ల గోమూత్రంలో ఉడికించాలి. నాలుగుసార్లు పొంగేవరకు ఉడికించిన తర్వాత వడగట్టి నిల్వచేసుకోవాలి. 200లీటర్ల నీటికి 5 లీటర్లు వేసుకొని



పంటపై పిచికారి చేయాలి. దీన్ని మూడు నెలల వరకు మాత్రమే వాడాలి.

## ఫంగిసైడ్ (శిలీంద్రాల నాశని)

మంచు, మేఘావృతమై చల్లదనం ఎక్కువగా ఉన్నప్పుడు ఫంగిసైడ్ వృద్ధి చెందుతుంది. దీని నివారణకు గాలి వచ్చే దిశలో ఎండిన వేపాకులతో మంటవేసి పొగపెడితే నశిస్తుంది. ఉదయం ఐదు నుంచి ఆరుగంటల మధ్య చేయాలి

## శొంఠి అస్త్రం (ఫంగస్ ఇన్‌ఫెక్షన్)

ఇది 80శాతం గాలివల్ల వస్తుంది. 200 గ్రాముల శొంఠిపొడిని 2 లీటర్ల నీటిలో కలిపి లీటరు అయ్యే వరకు ఉడికించాలి. ఇంకో పాత్రలో 5 లీటర్ల ఆవుపాలను వేడిచేసి మీగడ తీసేయాలి. చల్లారిన తర్వాత 200లీటర్ల నీటిలో మొదట పాలను, ఆ తర్వాత శొంఠి కషాయాన్ని కలిపి మూతపెట్టాలి. దీనిని 21 రోజుల వరకు మాత్రమే వాడాలి.

## శిలీంద్ర నాశని (ఫంగిసైడ్, హార్మోనల్, యాంటివైరస్ కోసం)

200లీటర్ల నీటిలో 6 లీటర్ల పులిసిన మజ్జిగ, కిలో బెల్లం కలిపి పిచికారి చేయాలి. ఇది పైరు ఎదుగుదలకు, పూత, పిందె నిలిచి పంట దిగుబడి బాగా వచ్చేందుకు సహకరిస్తుంది.

## క్రిమినాశక సంజీవని

200లీటర్ల నీటిలో 2 లీటర్ల కొబ్బరి నీళ్లు కలిపి 10కిలోల ఎండిన ఆవుపేడతో మూటకట్టి నీటిలో వేలాడేలా కట్టాలి. రెండు రోజుల తర్వాత నాలుగుసార్లు అద్ది పిండితే క్రిమినాశక సంజీవని తయారవుతుంది. ఇది 21రోజుల వరకు పనిచేస్తుంది.

## సంజీవక (టానిక్)

పెసర్లు, శనగలు, కందులు, అలసందలు, నువ్వులు, గోధుమలు ఒక్కొక్కటి 100గ్రాముల చొప్పున నీటిలో నానబెట్టి మొలక వచ్చిన తర్వాత రుబ్బాలి. 200 లీటర్ల నీటిలో ఆరు లీటర్ల దేశీ ఆవు మూత్రం కలిపి 12 గంటల పాటు పులియబెట్టాలి. దీనిని గింజ పట్టు సమయంలో పిచికారి చేయాలి. ఇది 21 రోజుల్లోనే వాడాలి

## 90 రోజుల పంటలకు ఎకరాకు వాడే విధానం

విత్తనాలు విత్తిన నెల తర్వాత 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. ఆ తర్వాత 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 15 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. మూడోసారి 66 రోజులకు 200 లీటర్ల నీటిలో 30 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. చివరగా గింజ పాలు పోసుకొనే దశలో 200 లీటర్ల నీటిలో 6 లీటర్ల పులిసిన మజ్జిగ కలిపి పంటపై చల్లాలి.

## 180 రోజుల పంటకు ఎకరాకు వాడే విధానం

విత్తిన నెల తర్వాత 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. రెండోసారి రెండు నెలలకు 100 లీటర్ల నీటిలో 15 లీటర్ల జీవామృతం కలిపి పిచికారీ చేయాలి. మూడు నెలలకు మూడోసారి 150 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. నాలుగో నెలకు నాలుగోసారి 200 లీటర్ల నీటిలో 30 లీటర్ల జీవామృతం కలిపి చల్లాలి. చివరిసారిగా గింజలు పాలుపట్టు దశలలో 200 లీటర్ల నీటిలో 6 లీటర్ల పులిసిన మజ్జిగ లేదా 2 లీటర్ల కొబ్బరి నీళ్ల కలిపి పైరుపై పిచికారి చేయాలి.

# లాభాలిచ్చే పంటల సాగులో పాటించే పద్ధతులివి

## మొక్కజొన్న సాగు

మొక్కజొన్నను చౌడుభూములు, నీరు నిల్వ ఉండే భూముల్లో తప్ప మిగతా అన్ని రకాల భూముల్లో పండించవచ్చు. కాలపరిమితిని బట్టి స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రకాలను విత్తుకోవచ్చు. ఖరీఫ్ సీజన్‌లో జూన్-జూలై మధ్యకాలం అనుకూలం. రబీలో అక్టోబరు 15నుంచి నవంబరు 15వరకు మొక్కజొన్న సాగుకు అనుకూలంగా ఉంటుంది. ఎకరాకు 3 నుంచి 4 కిలోల విత్తనాలు కావాలి. సాలుకు సాలుకు మధ్య దూరం 45 నుంచి 60 సెంటీమీటర్లు ఉండాలి. మొక్కల మధ్య 20 సెంటీమీటర్ల బోదేలను తయారు చేసుకొని బోదెకు ఒక పక్కన నాటాలి. మొక్కజొన్న పంటలో రెండు సాళ్ల మధ్య కంది లేదా 6 సాల్ల మధ్య వేరుశనగ పండించుట శ్రేష్టం. ఎర్ర నేలల్లో 8 నుంచి 10 సార్లు నీటి తడులు పెట్టాలి. నల్ల నేలల్లో 6 నుంచి 8 తడులు అవసరం.

మొక్కజొన్న

## రాగి/సైదల సాగులో కీలకం

ఎర్రనేలలు, తేలికరకం ఇసుక నేలలు, బరువునేలలు, కొద్దిగా చౌడు కలిగిన భూముల్లో రాగులను పండించవచ్చు. ఇది వర్షాధారిత పంటగా చెప్పవచ్చు. జూలై నుంచి ఆగస్టు, ఆ తర్వాత జనవరి-ఫిబ్రవరి నెలల్లో 20 నుంచి 25 రోజుల నారును నాటాలి. విత్తనం నాటే పద్ధతి అయితే ఎకరానికి 2.5 కిలోల నారు అవసరమవుతుంది. వెదజల్లే పద్ధతిలో అయితే 3 నుంచి 4 కిలోలు కావాలి. ఇది 120 నుంచి 130 రోజులు పండే పంట. ఇందులో మిశ్రమ పంటగా కంది, జొన్నలను 8:1 లేదా 10:1 నిష్పత్తి పద్ధతిలో పండిస్తే లాభాలు పొందవచ్చు.

## మిరప

మిరప కూడా వర్షాధార పంటగా చెప్పవచ్చు. నల్ల నేలలు, ఇసుకతో కూడిన ఒండ్రు మట్టి నేలలు, నీటి వసతిగల భూమి, ఎర్రనేలల్లో పండించవచ్చు.

రాగి/సైదల

మిరపలో దాదాపు 10 నుంచి 15 రకాలున్నాయి. రైతులు తమ ప్రాంతాలను బట్టి మిరపరకాలను ఎంచుకోవాలి. ఒక ఎకరాకు 600 నుంచి 800 గ్రాముల నారు పెంచుకోవాలి. మొక్కలైతే ఆరువారాల వయసు ఉన్న వాటిని నాటాలి. మిరపసాగుకు సెప్టెంబరు, అక్టోబరు నెలలు అనుకూలంగా ఉంటాయి. లేదా నీటి వసతి ఉంటే మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా నాటుకోవచ్చు. వర్షాధారంగా అయితే పైరును 60/ 20 సెంటీమీటర్ల దూరంలో పాదుకు రెండు మొక్కలు చొప్పున నాటాలి. నీటి వసతిలో అయితే 60/60 లేదా 60/70 లేదా 60/80 సెంటీమీటర్ల దూరంలో పాదుకు రెండు మొక్కలను నాటాలి. విత్తనం నారుపోసే ముందు బీజామృతంతో విత్తనశుద్ధి చేయాలి. పంట పెరుగుదల, రక్షణ కోసం జీవామృతం, అగ్నిఅస్త్రం వీలును బట్టి వాడాలి.

మిరప

## కర్బూజ, దోస,

## పుచ్చకాయల సాగు

తీగజాతులైన వీటి సాగుకు డిసెంబరు, జనవరి నెలలు అనుకూలంగా ఉంటాయి. ఒక్క ఎకరానికి 500 గ్రాముల నుంచి 600 గ్రాముల విత్తనాలు అవసరమవుతాయి. వీటిని 2.20 మీటర్ల వెడల్పుతో కాలువలు చేసుకొని ఇరువైపులా 30సెంటీమీటర్ల దూరంలో విత్తనాలు నాటాలి. 6 నుంచి 10 రోజుల వ్యవధిలో నీటి తడులివ్వాలి. దీనికి సేంద్రియ పద్ధతులు వాడాలి. మార్కెట్‌కు అనుగుణంగా శివరాత్రి పండుగ నుంచి వేసవి ముగిసే వరకు దిగుబడి వచ్చేలా సాగు చేసుకోవడం లాభదాయకం.

పుచ్చకాయ

## పండ్ల తోటలు

అరటి, బొప్పాయి, చీనీ, సపోట, మామిడి, మునగ, సీతాఫలం, జామ, దానిమ్మ, ఉసిరి, నిమ్మ, నేరేడు, చింత, రేగు, ఇంకా ఇతర పండ్లచెట్ల మధ్యలో పుష్పజాతి (బంతి) పైర్లు వేయడం లాభదాయకంగా ఉంటుంది. వీటితో పండ్ల చెట్లు బాగా ఎదిగి మంచి దిగుబడిని ఇస్తాయి. మొక్క లేదా చెట్టు పెరుగుదల కోసం అవసరమైన పోషకాలను 98 శాతం గాలి, నీరు, సూర్యరశ్మి ద్వారానే పొందుతాయి. చెట్టు వేర్లు భూమి నుంచి నత్రజనిని పొందుతాయి. గాలిలో 78శాతం నత్రజని ఉంటుంది. రైజోబియం బ్యాక్టీరియా పుష్పజాతికి చెందిన ద్విదళ ధాన్యము పంటల వేర్లలో బుడిపెల రూపంలో ఉండి గాలిలో ఉన్న నత్రజనిని గ్రహించి పైర్లకు, చెట్లకు అందిస్తాయి. ఇంకా వీటి మధ్య మిరప, అల్లం, ఉల్లి, వెల్లుల్లి పంటలు అంతర పంటలుగా వేసినట్టయితే అదనపు ఆదాయం పొందవచ్చు.

## దానిమ్మ

చౌడు భూములు తప్ప అన్ని రకాల నేలల్లో దానిమ్మను పండించవచ్చు. ఈ మొక్కలను నాటడానికి జూన్ నుంచి ఫిబ్రవరి నెలల అనుకూలం. 4.5/3.0 మీటర్లు లేదా 4/3 మీటర్ల దూరంలో మొక్కలను నాటాలి. ఒక అడుగు పొడవు, ఒక అడుగు వెడల్పు, ఒక అడుగు లోతుతో గుంతను తీసి 30నుంచి 40కిలోల ఘన జీవామృతం వేసి 15 నుంచి 20 రోజులు మట్టిలో కప్పిన తర్వాతనే మొక్కను నాటాలి.

దానిమ్మ

మార్చి నుంచి జూలై వరకు ప్రతి 5-7 రోజులకు ఒకసారి నీటిని తప్పకుండా పట్టాలి. 20 నుంచి 25 రోజులకోసారి జీవామృతం ఇవ్వాలి. సెప్టెంబరు రెండోవారం నుంచి అక్టోబరు మొదటి వారంలో వచ్చే పూతను నిలపడం మంచిది. పూత నిలబడడం కోసం తేనెటీగలను ఆశించే విధంగా పూల మొక్కలను పెంచుకోవాలి. ఇందులో కూడా అంతర పంటలుగా కంది, మునగ సాగుచేయవచ్చు.

గోవు ఫొటో

## గో ఆధారిత, ప్రకృతి సేద్యంతో లాభాలెన్నో

గో-ఆధారిత సేద్యంతో భూసారం పెరిగి, దిగుబడులు అధికంగా వస్తాయి. పెట్టుబడి తగ్గుతుంది. ఆహార పదార్థాలు, నీరు, గాలి స్వచ్ఛంగా ఉండి ఆరోగ్యానిస్తాయి. ఈ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ బాగా ఉంటుంది. ఏటా గో ఆధారిత సేద్యం చేస్తే చీడపీడల శక్తి క్షీణిస్తుంది. పంటల ఉత్పత్తులను ఎక్కువ రోజులు నిల్వ ఉంచి మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి అమ్ముకుని లాభాలు గడించవచ్చు. ఈ రకమైన సేద్యంలో శ్రమ మాత్రమే ఖర్చు అవుతుంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతింటే ఆర్థికంగా నష్టం జరగదు. రైతులకు అప్పుల బాధ ఉండదు.

## పంచ అద్భుతాలు

**పంచభూతాలు** - భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం

**పంచసంస్కారాలు** - భూమి, నీరు, గాలి, విత్తనం, పైర్లు లేక వృక్షాలు

**పంచసాధన** - యజ్ఞము, దానము, తపము, కర్మ, స్వాధ్యాయము

**పంచగవ్య** - ఆవుపాలు, పెరుగు, నెయ్యి, మూత్రము, పేడ

**పంచక్రియలు** - కృషి, పట్టుదల, భక్తి, దీక్ష, నిరంతర పర్యవేక్షణ

## మొక్కలు.. లాభాలు

**ఔషధ మొక్కలు:** అవిశ, ఉసిరి, వేప, నిమ్మగడ్డి, వట్టివేరు, కలబంద, అల్లం, మిరియాలు, పసుపు, కస్తూరి పసుపు, సరస్వతి ఆకు, తులసి, ఉత్తరేణి.

**కాయగూరలు:** వంగ, బెండ, టమాట, మిరప, బీర, కాకర, చిక్కుడు, అనప, గుమ్మడి, సొరకాయ, పొట్లకాయ, దొండకాయ, గోరుచిక్కుడు.

**తీగజాతి పండ్లు:** దోస, కర్బూజ, కళింగర.

**పూల మొక్కలు:** బంతి, చేమంతి, గులాబి, మందారం, కనకాంబరం, మల్లెలు.

## పంటకు ముందే పచ్చిరొట్ట

పంట సాగు ప్రారంభానికి నెల లేదా రెండు నెలల ముందే ఆ భూమిలో పచ్చిరొట్ట సాగు చేయాలి. ఆ తర్వాత దాన్ని కలియదున్నాలి. పశువులు, మేకలు, కోళ్ల ఎరువు సమపాళ్లలో తీసుకుని ఎకరాకు పది టన్నుల వరకు వేసుకుంటే, దాంతోపాటు జీవామృతం పిచికారీ చేస్తే అధిక

దున్నే ఫొటో

దిగుబడులు వస్తాయి. ఫర్టిలైజర్ల వాడకం అస్సలు అవసరముండదు.

## కాలానికి అనుగుణంగా చేయాల్సిన పనులు

వ్యవసాయ పొలాలను శక్తివంతంగా తయారు చేసుకునేందుకు కాలానికి అనుగుణంగా రైతు కొన్ని పనులు చేయాలి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో మెట్ట భూముల్లో వంకలు, కుంటలు, చెరువుల్లోని ఒండ్రు మట్టిని వేయాలి. మార్చి, ఏప్రిల్ నెలల్లో వర్షాలు రాకపోతే గుంటకతో సేద్యం చేయాలి. వర్షం పడితే నాగలి లేక గొర్రుతో భూమిని దుక్కి దున్నాలి. ఇలా చేస్తే భూమిలోని తేమ బయటకు వెళ్లదు. బయటి వేడి లోపలికి పోదు.

ఏప్రిల్, మే నెలల్లో పొలాల్లో పశువుల ఎరువు వేసి తొక్కించాలి. ఫిబ్రవరి నుంచి జూన్ మధ్యలో వీలైనంత ఘన జీవామృతాన్ని తయారు చేసుకుని పెట్టుకోవాలి. విత్తనానికి వెళ్లేటప్పుడు 100కిలోల ఘనజీవామృతం, 200కిలోల పెంట ఎరువు ఎకరాకు చల్లి విత్తాలి. అలాగే విత్తడానికి 12 గంటల ముందుగా బీజామృతంతో విత్తనశుద్ధి కచ్చితంగా చేయాలి.

## మిశ్రమ పంటలే మేలు

మిశ్రమ పంటల సాగులో వీలైనంత వరకు 8 నుంచి 12 సాళ్లల్లో ఒక సాలు కంది, జొన్న లేక సజ్జ /కంది, జొన్న లేక గోగులు / కంది, సజ్జ లేక గోగులు... వీటిలో ఏదైనా ఒక కాంబినేషన్‌లో 10:1 నిష్పత్తిలో కలిపి విత్తాలి. విత్తుకున్న 30 నుంచి 50 రోజుల లోపు వర్షం వచ్చినప్పుడు జీవామృతం వేయాలి.

## ఉత్తరాయణం, దక్షిణాయణంలో పంటల సాగు

ఉత్తరాయణంలో ఏ దిశలోనైనా పైర్లు పెట్టవచ్చు. దక్షిణాయణంలో ఉత్తర దక్షిణాలుగా విత్తాలి. ఇలా చేస్తే ఉదయం తూర్పువైపున, సాయంత్రం పడమర వైపున మొక్కలకు సూర్యరశ్మి అందుతుంది. ఈ విధానాల్లో భూమిని శుద్ధి చేసేందుకు ముందుగా పిడికెడు పెసర్లు, పిడికెడు మినుములు చల్లాలి. అవి మొలకెత్తిన తర్వాతనే సేద్యం పనులు ప్రారంభించాలి.

## వ్యవసాయానికి ప్రభుత్వాలు చేయాల్సింది ఏంటంటే..

1. వ్యవసాయానికి సాంకేతిక సహకారంతో పాటు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలి.

1. పరిశ్రమగా గుర్తించి, వ్యవసాయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి.

2. నిర్మాణాత్మక కార్యాచరణ చేపడుతూ సమయానికి రైతులకు రుణ సదుపాయం కల్పించాలి. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించాలి.

3. అన్ని రకాల పంటలకు బీమా పథకాలను వర్తింపజేసి, ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే వెంటనే పరిహారం అందజేయాలి. పండిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరను ఇవ్వాలి.

4. నాసిరకం, నకిలీ విత్తనాలు లేకుండా చర్యలు తీసుకుంటూనే గ్రామాల్లో విత్తన ఉత్పత్తి కేంద్రాలను ప్రోత్సహించాలి.

5. జాతీయ రైతు కమిషన్‌ను స్వయం ప్రతిపత్తిగల సంస్థగా రూపొందించాలి. వ్యవసాయాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చి, దేశవ్యాప్త రైతులందరి కోసం జాతీయ విధానం తేవాలి.

7. పశు సంపదను హరిస్తున్న పశు వధశాలలను మూసివేసి, పాడిపరిశ్రమ, పండ్ల పరిశ్రమలను ప్రోత్సహించాలి.

9. ప్రకృతి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, తక్కువ బడ్జెట్‌లో పండించే విధానాన్ని ప్రభుత్వాలే ప్రచారం చేయాలి. వ్యవసాయాన్ని పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలి.

10. గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యమిచ్చి యువతను ప్రోత్సహించాలి. గ్రామాల్లోనే గోదాములను నిర్మించి గ్రామీణ మార్కెట్లను అభివృద్ధి చేయాలి.

11. పంటను తరలించేందుకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలి. అక్టోబరు-డిసెంబరు నెలల మధ్యలో గ్రామాల్లోని చెరువులు, కుంటలను నీటితో నింపేప్రయత్నం చేయాలి. కరువు పీడిత జిల్లాల్లో వ్యవసాయాన్ని ఉపాధిహామీ పథకం కింద చేర్చాలి.

12. జిల్లాల వారీగా సరిపడా కోల్డ్‌స్టోరేజీలను ఏర్పాటు చేయాలి.












Adharsha Raithu Seva Sangam













